Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం, అక్టోబర్ 06, 2024 | సంపుటి - 20 | సంచిక 14 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

ఇప్పటికే వరుస ఎన్‌కౌవంటర్లలో 171 మంది హతం

ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

ఖమ్మం : దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురు దెబ్బ తగులు తోంది. జరుగు తున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావో యిస్టులు హతమవు తున్నారు. మవో యిస్టులను ఏరివేసేందుకు పోలీసులు 2లో



విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
ది క్రైమ్ న్యూస్
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064


# రేవంత్ సహా మంత్రులను
# వదిలేది లేదు

## పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం

- రైతులను మోసం చేసి ఆగం పట్టించారు
- మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు
- కందుకు రైతు ధర్నాలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



రంగారెడ్డి :

దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేదు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం.

మిగతాది 2లో

**దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.**





## మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

### మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

ముంబై : ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. 2లో

## నేత్రపర్వంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం



తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేత్ర పర్వంగా సాగు తున్నాయి. వేడుకల్లో భాగంగా మలయప్ప స్వామి వారికి స్నపన తిరుమంజనం నేత్ర పర్వంగా సాగింది. కార్యక్రమంలో శ్రీవిల్లి పుత్తూరు నుంచి తొలి సారిగా తెచ్చిన చిలకలతో చేసిన మాలలు, కిరీటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 2లో

# ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

**దాదాపు 61 శాతం పోలింగ్ నమోదు**

**90 స్థానాల్లో 1,031 మంది పోటీ**



చండీగఢ్ : హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ పక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు 2లో

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

**9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ**

**మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ**

ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే.



ముంబై : తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు–నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్–మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించు కోవాలని.. ఇందు కోసం అధికారిక 2లో

# బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

## మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల పాలన విజయవంతంగా సాగిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి హామీలు నెరవేస్తున్నామన్నారు. 'రైతుల పేరుతో మొన్న భాజపా.. నేడు భారాస ఆందోళనకు దిగాయి. ఆ రెండు పార్టీలు ఒకటే.. అందుకే ఒకరి తర్వాత ఒకరు ఆందోళన చేశారు.

మిగతా 2లో

## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

### ప్రభుత్వాపై సుప్రీంకోర్టు ఆగ్రహం



మిగతాది 2లో

# మూసీ బాధితులకు పూర్తి అండ


## వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు**

**రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం**

**పేదల కోసం చర్చించడానికి సిద్దంగా ఉన్నాం**

**కాకా జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ : మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుం దన్నారు. ఎవరినీ అనాథలను చేయబో మన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్లోఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రబుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. 2లో

# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు.ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు. వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# హర్యానాలో కాంగ్రెస్‌కే పట్టం

### ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు
### పీపుల్స్ పోల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ : హర్యానాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వేలు ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్- 55, బీజేపీ- 26, ఐఎన్ఎల్డీ 2-3, జేజేపీ 0-1, ఇండిపెండెంట్లు 3-5 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికారం చేపట్టాలంటే 46 సీట్లు కైవసం చేసుకోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ప్రకటించింది. తన ప్రత్యర్థి బీజేపీపై 7 నుంచి 8 శాతం ఓట్ల ఆధిక్యత ప్రదర్శించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి 45 శాతం, బీజేపీకి 38 శాతం, ఐఎన్ఎల్డీ-బీఎస్పీ కూటమికి 5.2 శాతం, ఆప్ పార్టీకి 1 శాతం, జేజేపీకి 1 శాతం లోపు, ఇతరులకు 10 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. సీఎం ఎవరైతే బాగుంటుందన్న అంశంపైనా ప్రజలు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. సీఎల్పీ లీడర్ భూపీందర్ సింగ్ హూడాకు 39 శాతం, సిట్టింగ్ సీఎం నయాబ్ సింగ్ సైనీకి 28 శాతం, కాంగ్రెస్ ఎంపీ కుమారీ సెల్జాకు 10 శాతం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు 6 శాతం మంది ఈ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కావాలని మద్దతిస్తున్నారని పీపుల్స్‌పల్స్ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయని సర్వే నివేదికలో పేర్కొంది. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు ప్రభావితం చేశాయని అంచనా వేసింది. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని పీపుల్స్ పల్స్ తెలిపింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. వీటికి తోడు.. నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది. ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే హర్యానా ప్రజలు పట్టం గట్టినట్లు చెబుతున్నాయి. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. హర్యానాలో ప్రధాన పోటీ జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉంది. ప్రాంతీయ పార్టీలు ఇండియన్ నేషనల్ లోక్ దళ్, జననాయక్ జనతా పార్టీలు బలహీనపడ్డాయి-. ఈ ఎన్నికల్లో స్థానిక అంశాలు కీలకపాత్ర పోషించాయి. స్థానిక ఎమ్మెల్యే పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల ఆధారంగా ప్రజలు ఓటు వేశారని -పీపుల్స్ పల్స్ వెల్లడించింది. ఓటర్లు జాతీయ అంశాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ప్రధాని మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించలేదు. నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, రైతు సమస్యలు, ధరల పెరుగుదల.. హర్యానాలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి-. పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతకు తోడుగా రాష్ట్రంలో రైతులు, రెజ్లర్లు, యువత బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయింది.

# రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷-లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు.

# మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్మవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావ్ మహరాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్ - కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

న్యూఢిల్లీ : రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతు న్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ పక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# మూసీ బాధితులకు పూర్తి అండ

శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు

### బిఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్

హైదరాబాద్ : మూసీ నిర్వాసితులను బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఇవాళ గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా ఇండ్లను కేటాయిస్తుందన్నారు. నిర్వాసితులను ఆగం చేస్తూ.. బీఆర్ఎస్ రాజకీయ ఆక్కసు డ్రామాలడుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్?మద్దుతు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు. కనీసం సన్నవడ్లకు బోనస్ ఇవ్వలేదు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు రైతుల పేరుతో దొంగ ధర్నాలు చేస్తున్నారు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుంది. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్?లేదు. వేల ఫామ్?హౌస్?లకు ఫ్రీ కరెంట్?ఇచ్చిన కేసీఆర్?పేదల బాగు కోసం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి. సామాజిక న్యాయానికి కాంగ్రెస్? కేరాఫ్?అడ్రస్. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది' అని మంత్రి సీతక్క అన్నారు. గడ్డ అన్నారం మార్కెట్?కు మంచి పేరు ఉందని, నూతన పాలకవర్గం కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై ÷ట్?చేసిన చిలుక మధుసూదన్?రెడ్డి చైర్మన్?పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.

# నేత్రపర్వంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఆలయంలోని రంగనాయకుల మండపంలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు వేద మంత్రోచ్ఛారణ మధ్య స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలలతో వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. వేడుకలో మొదట విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం జరిగింది. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్ద జీయ్యంగార్, తిరుమల చిన్న జీయ్యంగార్లు పఠించారు. వేడుకలో ఏలకులు, వట్టి వేరు, బాదం, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, చందనం, నల్ల ద్రాక్ష, రోజ్ పెటల్స్. తులసి దండలు స్వామి అమ్మవార్లకు అలంకరించారు. టీటీడీ గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. దాదాపు టన్ను సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్, పండ్లు, లతలతో వేదికను శోభాయమానంగా తీర్చిదిద్దారు. మలయప్ప స్వామివారికి రూపొందించిన పూలమాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెన్నైకి చెందిన దాత ఈ మాలలను విరాళంగా అందించారు.

# ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు




కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్‌లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషణ్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

వరద నష్టం రూ.10వేల కోట్లు జరిగితే.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.400 కోట్లు. మంత్రి కొండా సురేఖ విషయంలో సంయమనం పాటించాల్సి ఉంది. ఆమె వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నాక సినిమా వాళ్లు స్పందించడం సరికాదు. వ్యాఖ్యలను మంత్రి వెనక్కి తీసుకున్నాక సమస్య ముగిసినట్టే. బలహీనవర్గాల మహిళా మంత్రి ఒంటరి కాదు' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్ : హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

## - జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, అక్టోబర్-05: ( ది క్రైమ్ న్యూస్ ):** మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన (కాక) జి.వెంకట స్వామి జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు కాకా వెంకట స్వామి జీవితంలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. కాకా వెంకట్ స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారుఅదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించిన కాకా వెంకట స్వామి పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన నేత కాకా

## - ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు
## - కాకా ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

**పెద్దపల్లి, అక్టోబర్ 05 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో మాజీ కేంద్ర మంత్రివర్యులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వెంకటస్వామి (కాకా) 95వ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పాటులో కాకా ది కీలక పాత్ర అని వార బతికున్నంత కాలం పేదల ప్రజల కోసం పరితపించేవారని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనుక్షణం ప్రజల బాగోగులు చూసుకుంటూ ఏ కష్టం వచ్చినా అండగా ఉండేవారన్నారు రాజకీయాల్లో అంచలంచలుగా ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారని ,వారి కుటుంబం కూడా వారి అడుగుజాడల్లో నడుస్తూ అనునిత్యం పెద్దపెల్లి పార్లమెంట్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ ముందుచూపుతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఢిల్లీ శంకర్ కుంచెం మల్లయ్య నాయకులు గాజుల శివశంకర్ బొంగాని రాజయ్య, జంగం కొమురయ్య మేకల సమ్మయ్య గడ్డం రాజ్ కుమార్ కర్క లక్ష్మారెడ్డి బండారి చంద్రయ్య సిరిశెట్టి ఓదెలు కర్కమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాకా జయంతి వేడుకలు

## - కాక మీద అభిమానంతో రక్త దానం విప్ అడ్లూరి





**ధర్మారం, అక్టోబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, దివంగత కాకా వెంకటస్వామి 95 వ జయంతి వేడుకలలో భాగంగా ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కాకా కుటుంబ వీర అభిమాని కాడే సూర్యనారాయణ నేతృత్వంలో స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. లక్ష్మణ్ కుమార్ స్వయంగా కాకా మీద అభిమానంతో రక్త దానం చేశారు. అనంతరం ధర్మారం గ్రామ పంచాయితీ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి స్వయంగా విప్ ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ వడ్డించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్, వైస్ చైర్మన్ అరిగెల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "కాకా"కు కాంగ్రెస్ వాదుల నివాళులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను, శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిర్వహించారు. స్థానిక తెలంగాణ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దివంగత మహానేత, పేదల పాలిట పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి వెంకట స్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ బి. శంకర్ నాయక్, సాగంటి శంకర్ జక్కుల దామోదర్ రావు, కిషన్ నాయక్, ఎం. రాజు, డి.చక్రపాణి, తిరుపతి రెడ్డి, యాదగిరి తిరుపతి, అనుము రాములు, సారయ్య నాయక్, వి. మార్కండేయ, ఎన్. దశరథ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# "కాకా" జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

## సింగరేణి జీఎం సూర్యనారాయణ



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ యాజమాన్యం శనివారం స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నేత జి.వెంకట స్వామి (కాకా) జయంతి వేడుకలు నిర్వహించింది. ఉదయం డివిజన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1929 అక్టోబర్ 05న జన్మించి, భారత పార్లమెంటు సభ్యుడిగా, నిరు పేదల పెన్నిదిగా, కేంద్ర మంత్రిగా, అందరూ అభిమానంగా (కాక)గా పిలుచుకునే స్వర్గీయ వెంకటస్వామి, మామూలు స్థాయి నుండి అతున్నత స్థాయికి ఎదగడానికి పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు. సింగరేణి ఉద్యోగులకు పెన్షన్ ఇప్పించడం, సింగరేణి సంస్థను బిఎఫ్ఆర్‌నుండి కాపాడేందుకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ప్రతీ ఉద్యోగి సింగరేణి అభివృద్ధిలో పాలుపంచు కోవాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి జి. రవీందర్, సిఏంఓఏఐ ప్రతినిధి నితిన్ కుమార్, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎస్ఇ పర్చేజ్ పందరీనాథన్, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, డివై.ఎస్ఇ (ఐఈ) రాజన్న, ఐటి మేనేజర్ నారాయణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జీఎం ఆఫీసు పిట్ కార్యదర్శి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** శనివారం రోజు స్థానిక మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతిలో ప్రధాన భూమిక పోషించే బతుకమ్మ సంబరాలను ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా నిర్వహిస్తామని భగవంతుని నిత్యం పూజించే పూలను భగవంతునిగా భావించి పూజించడం తెలంగాణ సంప్రదాయానికి ఒక గొప్ప కీర్తిని తెచ్చి పెట్టిందని అలాంటి బతుకమ్మ పండుగను మా కళాశాలలో నిర్వహించుకోవడం అదృష్టంగా భావించడం జరుగుతుంది అని అన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో డైరెక్టర్ నాగండ్ల జమున సమక్షంలో మహిళ ఉపాధ్యాయులు అనూష, కృష్ణవేణి, విజయ విద్యార్థినిలు బతుకమ్మలు పేర్చి సాంప్రదాయ పద్ధతిలో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న అకాడమిక్ ప్రిన్సిపాల్ ఎస్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్లం టీ స్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు






**పెద్దపల్లి, అక్టోబర్ 05 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి పట్టణంలోని కూనారం రోడ్డులో ఆర్మీన తెలంగాణ బెల్లంటీషాప్ సెంటర్‌ను స్థానిక కాంగ్రెస్ పార్టీనాయకులతో కలిసిఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు. అనంతరం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కూలి రేట్ల పెంపు హర్షణీయం

## - జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్



**పెద్దపల్లి, అక్టోబర్ 05 ( ది క్రైమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై ఏ ఎమ్‌సి ఏంహమాలి పాయింట్లలో హమాలీ కార్మికులు స్లీపర్స్ 3600 మంది పనిచేస్తున్నారని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ అన్నారు వీరికి కూలి రేట్లు పెంపుకై సివిల్ సప్లై డిపార్ట్మెంట్ కమిషనర్ చౌహన్ తో జరిగిన చర్చల్లో క్వింటాకు 26 రూపాయల నుండి 29 రూపాయలకు పెరిగిందన్నారు.గత తొమ్మిది నెలల నుండి సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంపుదలకై వివిధ ఆందోళన పోరాటాలు చర్చలు జరిగిన సందర్భంలో ప్రభుత్వం స్పందించి ఏఐటీయూసీ మిగతా సంఘాలతో చర్చలు జరిపిందన్నారు ప్రభుత్వం దసరా పండుగకు ఇచ్చే స్వీట్ బాక్స్ 800 నుండి 900 కు పెంచిందన్నారు అదేవిధంగా దసరాకు చెల్లించే బోనస్ 6500 నుండి 7500 కు పెంచింది అన్నారు పండగ సందర్భంగా ఇచ్చే రెండు జతల యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 కు పెంచిందన్నారు గోదాం లో వచ్చే బేలు బెండల్స్ 350 కిలోల బరువుకు అదనంగా 200 పెంచడానికి అంగీకారం కుదిరింది అన్నారు. సివిల్ సప్లై సొంత గోదములు రాష్ట్రంలో 311ఉన్నాయని. అనేక జిల్లాల్లో ఇంకా అద్దె గోదాములలో పనులు నిర్వహించడం జరుగుతుందని సొంత గోధుమలు నిర్మించాలని అన్ని మండల పాయింట్లలో నిర్మాణాలు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. దీనికి ప్రభుత్వ అధికారులు అంగీకరించడం హర్షించదగ్గ విషయం అన్నారు సివిల్ సప్లై హమాలీ కార్మికులు రిటైర్ అయిన కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సివిల్ సప్లై అధికారులు అన్ని విషయాల్లో సానుకూలత వ్యక్తం చేయడం హర్షించదగ్గ విషయమని దీనికి సహకరించిన ప్రభుత్వ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ కమిషనర్ అదేవిధంగా అధికారులకు ఏఐటీయూసీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని కడారి సునీల్ అన్నారు.

# ఓసిపి.1లో దుర్గాదేవి చండీయాగం, అన్నదానం





**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా, సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్ట్ లో శనివారం అన్నదానం జరిగింది. ఉదయం స్థానిక మైసమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో ఆలయ అర్చకులు గోవర్ధనగిరి చార్యులు చేపట్టిన అమ్మవారికి ప్రత్యేక పూజలు, చండీ యాగంలో డివిజన్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు, ప్రాజక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ దంపతులు పాల్గొని, అమ్మవారి ఆశీర్వచనాలు పొంది, తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవాల్లో ప్రాజక్ట్ మేనేజర్ ఉదయ్ అర్జున్, ఆలయ కమిటీ సభ్యులు ఐఎన్టియూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవి.రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులునాగేల్లిసాంబయ్య, నాయకులు గిట్టుకు శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, పి. సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కంపుకొడుతున్న మూసీ రాజకీయాలు !

తెలంగాణలో మూసీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మురికి కంపు కొట్టిస్తున్నాయి. చివరకు జుగుపస కలిగిస్తున్నాయి. పరస్పర విమర్శలు, బజార్ భాష వాడడం గతంలో ఎప్పుడూ లేనంతగా వినిపిస్తోంది. రాజకీయనాయకులు దిగజారి పోయారు. ముఖ్యంగా కొండా సురేఖ వ్యాఖ్యలతో చిత్రపరిశ్రమ ఎన్నడూ లేనంతంగా ఆక్రందన చెందింది. అలాగే కెటిఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు గమనిస్తే రాజకీయాలు ఎంతగా దిగజారి పోయాయో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే మూసీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులు విపక్షాలకు అస్త్రంగా మారింది. మూస ఈప్రాజెక్టును విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిగతా ప్రాధాన్యాలను వదిలేసి కేవలం మూసీ, హైడ్రాలనే ప్రధానంగా ఎంచుకున్నది. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం, ధరలపై చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్యను తీర్చం వంటి అనేకానేక సమస్యలు వేధిస్తున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ మంత్రులు కూడా తలాతోక లేకుండా మాట్లాడేస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టుపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. బాధితులకు అండగా బిఆర్‌ఎస్, బిజెపి నేతలు నిలిచారు. వారికి మద్దతుగా పోరాడుతున్నారు. బాధితులు కూడా మూసీని వదిలి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలకు గురవుతూనే ఉంది. ఈ ప్రాజెక్టును చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణమామే. కానీ ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక ఉండాలి. ఈ క్రమంలో అధికార, విపక్షాల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. విమర్వలు హద్దులు దాటుతున్నాయి. ఈ సమస్య తీవ్రం కాకముందే తాత్కాలికంగా మూసీ ప్రాజెక్టును పక్కన పెట్టి చర్చించాలని పలువురు మేధావులు సైతం సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాటి కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అప్పులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు బాగా బయటకు వచ్చాయి. వీటిపైనే దృష్టి పటెట్ఇ ఉంటే బాగుండేది. ఈ రెండు విషయాలు ప్రభుత్వ ప్రాధాన్యం నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఇప్పుడంతా మూసీ ప్రాజెక్ట్‌పై రాజకీయం నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్‌ఎస్,బిజెపిలకు ఆయుధాలు అందిస్తున్నారని అన్నారు. మూసీతో విపక్షాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. సిఎం రేవంత్ కూడా ఏమాత్రం దూకుడు తగ్గించుకోవడానికి సిద్దంగా లేరు. హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై ఇప్పుడు సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్‌ను, బిఆర్‌ఎస్ నేతలను ఇరికిస్తారని ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేఈ లేదని తేలపోయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిఎం రేవంత రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకపోతే కాంగ్రెస్ రుణమాఫీ కూడా ఎదురుదిరుగుతోంది. కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ప్రభుత్వం అంటోంది. అయితే జరగలేదని విపక్షం అంటోంది. ఈ వజషయంలో విపక్షబీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చిన్లట్లైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చిందని వాటిని అమలు చేయడం లేదని బిజెపి, బిఆర్‌ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో కొంత ప్రజా వ్యతిరేకత మొదలైందని చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని , కానీ రేవంత్ విషయంలో అది జరగడం లేదని అంటున్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్‌ఎస్‌కు అందివచ్చిన అవకాశంలా మారాయి. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్‌ది కూల్చివేతల ప్రభుత్వం అంటూ కెటిఆర్ విమర్శలు గుప్పిస్తు న్నారు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో కేసులు వెన్నాడుతున్నాయి. మరోవైపు మూసీ కూల్చివేతలు, సర్వే నిర్వాసితుల్లో దడ పుట్టిస్తున్నది. తహసీల్దార్ల బృందం మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరిస్తూ నిర్వాసి తులను ఒప్పించే యత్నం చేస్తున్నది. ఆ బృందాలను చూస్తేనే అక్కడి జనం వణికిపోతున్నారు. విడదసీ.. తరలించు అన్నట్టుగా ఒక్కో బృందం కొన్ని కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని వారిని ఖాళీ చేయించే చర్యలకు పాల్పడుతున్నది. తమంతట తాము ఖాళీ చేస్తే రూ.25 వేల పారితోషకం ఇస్తామంటూ ఆశ చూపిస్తున్నారు. కానీ చాలామంది తమ గూడును వదలడానికి అంగీకరించడంలేదు. కొంతమంది పెద్ద దిక్కులేని వాళ్లు భయంగానే అంగీకరించినట్టు చెప్తున్నారు. చాలామంది డబ్బులు పెట్టి జాగాలు కొనుక్కొని ఇండ్లు కట్టుకున్నారు. మూసీ బాధితులు మొత్తంగా రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడు తున్నది. విపక్షాలు తోడు కావడంతో ఇప్పుడు పరిస్థితి చేజారి పోయే ప్రమాదం ఏర్పడింది.మూసీ సుందరీకరణను ఎవ్వరూ తప్పు పట్టడం లేదు. హైదరాబాద్ అభివృద్ధికి మూసీ సుందరీకరణ కూడా తోడవ్వాలి. అయితే అది విమర్శలకు దారితీయకుండా ప్రశంతంగా సాగితే అందరికీ మంచిది. అలాగే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా ముమ్మరంగా సాగాలి. దెబ్బతిన్న రోడ్లు బాగు చేయడంలో ముందుకు రావడం లేదు. ఈ విషయంలో తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం




## రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు

### అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్టాల్లో్ర అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్దిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్దిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్దిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్దిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆరోగ్యశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.

# తిరుమలలో విఐపి సంస్కృతి తగ్గాలి



## విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు

### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి


### తిరుమల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

తిరుమల : తిరుమలలో వీఐపీ సంస్కతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి చెప్పారు. భక్తుల మనోభావాలకు సంబంధించి ఏ విషయంలోనూ రాజీ పడొద్దని కుండబద్దలు కొట్టారు. తిరుమలలో అందిస్తోన్న సేవలపై భక్తుల నుంచి స్పందన గురించి అధికారులను సీఎం చంద్రబాబు అడిగారు. తిరుమల వచ్చిన ప్రతి భక్తుడి అనుభవాల గురించి అభిప్రాయం చెప్పే అవకాశం కల్పించాలని సూచించారు. భక్తుల సలహాలు, సూచనలతో మరింత మెరుగ్గా సేవలు అందించొచ్చని పేర్కొన్నారు. ఒక్క తిరుమలలోనే కాక మిగతా ఆలయాల్లో కూడా భక్తుల అభిప్రాయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. తిరుమల లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగాలి, సేవలు మరింత మెరుగుపడాలని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని కోరారు. ఉత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలి. నీటి కోసం ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలి. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే ఐదేళ్లకు ప్రణాళికతో పనిచేయాలి. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల ఏంటని అధికారులను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### ఆకట్టుకుంటున్న కళాబృదందాల ప్రదర్శనలు

తిరుమల : తిరుబమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వరుసగా రెండోరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇకపోతే బ్రహ్మోత్సవాల్లో కళాబృందాల ఆటపాటలు వర్ణనాతీతం. మాడవీధుల్లో వారు స్వామి ఊరేగింపు ముందు చేసే విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్ద శేష వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 14 కళాబృందాలలో 410 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఒరిస్సాకు చెందిన ఒడిస్సీ నృత్యం, తమిళనాడుకు చెందిన లతారవి ఆధ్వర్యంలో మయూర నృత్యం, కేరళ రాష్ట్రానికి చెందిన వీణ బృందం యక్షగానం, కర్నాటక కళా రూపమైన వీరగాశను చేతన్ బృందం అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీకాకుళం నుండి శ్రీమతి దుర్గా భవానీ, తిరుమల నుండి శ్రీనివాసులు, రాజమండ్రి నుండి శ్రీసురేష్ బాబు, తిరుపతి బాలమందిర్ విద్యార్థులు కోలాటాలతో మంత్ర ముగ్ధులను చేశారు. హైదరాబాదుకు చెందిన శ్రీమతి లక్ష్మీదేవి బృందం ఒగ్గుడోలుతోను, తిరుపతికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ బృందం మోహినీయట్టంతోను, కర్నాటకకు చెందిన శ్రీమతి వనీష బృందం పటకునిత కళా విన్యాసం, శ్రీ రవికుమార్ చిలిపిలి గొంబె నృత్యం, శ్రీ నాగేంద్ర బృందం కంసాలి రూపకంతో తమ అద్భుతమైన ప్రదర్శనలతో భక్తులకు నయనానందాన్ని కలిగించారు. ఇదిలావుంటే తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైభవంగా నాంది పలికారు. తొలిరోజు రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి పెద్దశేష వాహనంలో నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఇతర దేవతలు, కంకణ భట్టాచార్యులైన గోవిందాచార్యులు, టీటీడీ ఈవో శ్యామలరావుకు కంకణ ధారణ చేశారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని బంగారు తిరుచ్చిలో మాడవీధుల్లో ఊరేగించారు.



ఆధ్యాత్మికం

# కాక వెంకటస్వామికి నివాళులు అర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే







**సుల్తానాబాద్, అక్టోబర్ 05( ది క్రైమ్ న్యూస్):** స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం రోజున కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు.తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో కృషి జరిపారని చెప్పారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని సైతం ఎదిరించి తెలంగాణ కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం వెంకటస్వామి చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. అందుకే ఆయన రాజకీయ వారసులుగా అటు వివేక్ వెంకటస్వామి, వినోద్ లను ఎమ్మెల్యేలుగా, మరోవైపు మనుమడు వంశీకృష్ణ ని ఎంపీగా ప్రజలు గెలిపించారని తెలిపారు. వారి గెలుపే వెంకటస్వామి కి నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అభివర్ణించారు. బడుగు వర్గాలను బాగు చేయాలన్న వెంకటస్వామి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం కాక జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పెద్దపల్లి మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కాక వెంకటస్వామి అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న అడిషనల్ కలెక్టర్



**సుల్తానాబాద్, అక్టోబర్-05 (ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ ప్రభుత్వ కళాశాలలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి త్రాగునీరు అందించి మాట నిలబెట్టుకున్న పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్.ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకుల తాగునీటి సమస్య గురించి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందిస్తూ వెంటనే వాటర్ ప్లాంట్ ను మరమ్మతులు చేయించి శనివారం ప్రారంభించి, త్రాగునీరు అందించడం జరిగింది.వ్యయ ప్రయాసాలకు ఓర్చి విద్యార్థులకు జీవాధారమైన చక్కటి నీటిని సమకూర్చి విద్యార్థుల పట్ల అవ్యాజమైన ప్రేమను కనబరిచిన ఆదర్శ అధికారికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రామచంద్రారెడ్డి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఎస్జిఎఫ్ టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పెద్ది పార్థును అడిషనల్ కలెక్టర్ అభినందించారు.అనంతరం బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభించి ఆటపాటలు, కోలాటాలులతో ఆడి ఆడబిడ్డలకు సంతోషాన్ని, ఉత్సాహాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటస్వామి ( కాక ) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మాల మహానాడు సంఘం



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** స్థానిక గోదావరిఖని చౌరస్తాలోని జాతీయ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో రామగుండం పట్టణ అధ్యక్షుడు మాలెం మధు ఆధ్వర్యంలో కాక జి వెంకటస్వామి 95వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరింగింది. ఈ కార్యక్రమంలో రామగుండం పట్టణ అధ్యక్షుడు మాలెం మధు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణను తీసుకురావడంలో ప్రధానపాత్ర పోషించినటువంటి కాకా వెంకటస్వామి జన్మదినం వేడుకలు నిర్వహించడం చాలా గర్వంగా ఉంది అని అన్నారు. అంతే కాకుండా ఇక్కడ ఉన్నటువంటి ఎఫ్ సి ఐ ని తీసుకురావడంలో మరియు ఇక్కడ ఉన్నటువంటి కార్మికులకు పెన్షన్ మరియు తెలంగాణ ప్రజలకు హైదరాబాదులో 70 వేల పట్టాలు ఇప్పించిన ఘనత వారిది అని అన్నారు .అంతేకాకుండా ఇక్కడ ఉన్నటువంటి సింగరేణి కార్మికులకు పెన్షన్లు ఇప్పించడంలో మొట్టమొదటిగా ప్రతిపాదన పెట్టి వారికి పింఛన్ ఇప్పించిన ఘనత వారిదే అన్నారు. వారికి భారత రత్న అవార్డును కూడా ప్రధానం చేయాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పిట్టల వెంకటి నంది నాగేష్, నూకల మొండి కాంట్రాక్టర్ కార్మికుల సంఘం మధ్యల శ్రీనివాస్, మర్రిఐలయ్య దేవ వెంకటేశం మరియుకొండా కుమార్ ఎరుకల లింగమూర్తి నంది నరేష్ అప్పల పోశం జంజుపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి

- ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, స్కిల్ డెవలప్మెంట్ సర్వే అక్టోబర్ 10 లోపు పూర్తి చేయాలి
- మేజర్ గ్రామ పంచాయతీలో నిధుల సర్దుబాటు ప్రకారం పనుల ప్రతిపాదనలు సమర్పించాలి
- ప్రతి గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో పని చేయాలి
- మేజర్ గ్రామ పంచాయతీల పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గ్రామ పాలనలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి గ్రామ పంచాయతీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 10 లోపు పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. చెరువుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి లే ఔట్లు వస్తున్నాయో లేదో నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలు మార్లు దరఖాస్తుదారులకు ఫోన్ చేసినప్పటికీ సమర్పించని దరఖాస్తులను షార్ట్ ఫాల్ పెట్టి రివర్ట్ చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని, అక్టోబర్ నెలాఖరు వరకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పన్ను వసూలు చేయాలని కలెక్టర్ పంచాయతి కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం చేపట్టాల్సిన ప్రాధాన్యత పనుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, అక్టోబర్ నెలాఖరు వరకు సేగ్రిగేషన్ షెడ్ల పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ పంచాయతీలోని మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు ప్రతి నెలా అందేలా చూడాలని అన్నారు. పంచాయతీలలో వ్యాపారం నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవో లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాక జయంతి...



**ఇల్లందకుంట అక్టోబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి 95 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా " కాకా" జయంతి వేడుకలు

### - నివాళులర్పించిన ఎమ్ ఎల్ ఏ రాజ్ ఠాకూర్ మేయర్ అనిల్ కుమార్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర మాజీ మంత్రివర్యులు గడ్డం వెంకట స్వామి జయంతి పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ బంగి అనిల్ కుమార్ శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కాక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , ముస్తాఫా, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, శంకర్ నాయక్, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, సలీం, నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, సెక్రెటరీ రాజు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా సి ఓ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి జీఎంకు కాంట్రాక్ట్ కార్మికుల విన్నపం






**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి అన్ని విభాగాల్లో పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని కోరుతూ, శనివారం ఐఎఫ్టియూ నాయకులు సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం సమర్పించారు. సాయంత్రం కాంట్రాక్ట్ కార్మికులను వెంట తీసుకుని వచ్చిన సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణనుకలిసివినతిపత్రంఅందజేశారు.అనంతరంఆయన మాట్లాడుతూ.. సింగరేణి కంపెనీలో ప్రకటించిన లాభాలలో సులభ్, నర్సరీ, ఓబీ లలో పనిచేసే బార్డర్ కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలని కోరారు. 2023 20204 ఆర్థిక లాభాలలో కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చెల్లించాలనే నిర్ణయం సరైనప్పటికి, సంస్థలో పనులు చేస్తున్న కార్మికులతో పాటు సులభ్ కార్మికులు నిత్యం దుర్గంధం వెదజల్లే ప్రాంతాల్లో పనులు చేస్తున్నందున వారికి, మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సరీ కార్మికులకు కూడా లాభాల వాట చెల్లించాలని కోరారు. ఇక జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి విడుదల చేసి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని, ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వినతి పత్రంఅందించినవారిలో కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు డి. బుచ్చమ్మ, పులిపాక రమేష్, వి. రాజనర్సు, కే. శారద, వి. మేరీ, ఎం. లింగయ్య, చంద్రగిరి లింగయ్య, ఎస్. నరసయ్య, కే. వెంకటమ్మ, ఎస్. లలిత, సిహెచ్. శంకర్, ఏ. రమేష్, ఎస్. మల్లేష్, పి. రాములు, బండ పద్మ, కే. మల్లయ్య, దుర్గం లక్ష్మి ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్...



**జమ్మికుంట అక్టోబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** నాలుగు టిప్పర్లు, ఇసుక డంపు దొరికిన కేసులో కాంట్రాక్టర్ అయినా మాధవరావును పట్టుకొనగా అతను ఇచ్చిన సమాచారం మేరకు విలాసాగర్ గ్రామస్తులైన 52 మంది ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లు తాము మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకొనుటకు పరిమళ కాలనీ, శంభునిపల్లి వద్ద దంపుగా పెట్టినామని ఒప్పుకొనగా 53 మందిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగినది. ఇంకా ఈ కేసులో కొంతమంది పరారీలో ఉన్నట్లు జమ్మికుంట సీఐ వరగంటి రవి తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలను శనివారం కళాశాలలో విద్యార్థినీలు, మహిళ అధ్యాపకురాలు బతుకమ్మ పేర్చి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూలను ఆరాధించే బతుకమ్మ పండుగను జరుపుకోవడం గర్వంగా ఉంది అని పేర్కొన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సంప్రదాయం ఉందన్నారు. విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాట్యములు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.నారాయణ, సువర్ణ, అన్నపూర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, అనిత, రాజేష్, అలీ, జువాలజీ లెక్చరర్ హానుమ నాయక్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదాయ సృష్టి పై ప్రత్యేక దృష్టి సారించాలి

- మహిళా సంఘాలు తమ రుణాలను సకాలంలో చెల్లించాలి
- మహిళా సమాఖ్య కార్యాలయం అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు సమర్పించాలి
- జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని మహిళా సంఘాలు ఆదాయం సృష్టించే కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి ఎంపీడీవో ప్రాంగణంలోనీ జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు అందిస్తున్న స్వశక్తి రుణాలు, రుణాల రికవరీ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు, మహిళా సంఘాలకు ఉన్న సమస్యలు మొదలగు అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలు వారికి అందించిన స్వశక్తి బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లింపులు చేయాలని, ఎన్.పి.ఏ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు తమకు అందుతున్న బ్యాంకు లింకేజీ రుణాలను వినియోగించుకుంటూ ఆదాయం సృష్టించే కార్యక్రమాలు అమలు పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పెట్రోల్ బంక్, కళ్యాణ మండపం నిర్వహణ మొదలగు వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టడం పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను వినియోగించుకుంటూ వాణిజ్య వ్యాపార రంగాల్లో మహిళలు వృద్ధి సాధించాలని ప్రభుత్వం సంకల్పించి ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు. జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మహిళా సమాఖ్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ ,టాయిలెట్స్ మరమ్మత్తులు ,నూతన టాయిలెట్ నిర్మాణం మొదలగు ప్రతిపాదనలు అందించాలని వాటిని వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి కోమల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిందే ఇందిరా ఫెలోషిప్

- మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి




**కూకట్ పల్లి అక్టోబర్ 05 (ది క్రైమ్ న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి నివాసంలో శనివారం ఇందిరా ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా ఫెలోషిప్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిందే ఇందిరా ఫెలోషిప్ అని, మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా ఇందిరా ఫెలోషిప్ ని ఉత్తేజం చేస్తామని, ఇందిరా ఫెలోషిప్ ని నిర్మాణాత్మకంగా అన్ని నియోజకవర్గాల్లో బలోపేతం చేస్తామని అన్నారు. అనంతరం ఇందిరా ఫెలోషిప్ కో.ఆర్డినేటర్ వై విజయలక్ష్మి మాట్లాడుతూ రాజకీయ రంగంలో మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ ప్రారంభించబడిందని, ఒక్క సంవత్సరం తక్కువ వ్యవధిలో 300 కంటే ఎక్కువ మంది సభ్యులు 28 రాష్ట్రాలు, దేశవ్యాప్తంగా 350 బ్లాక్ లలో 31000 మంది సభ్యులతో 4300 శక్తి క్లబ్ లను స్థాపించారని, శక్తి అభియాన్ ఏర్పాటు, నిర్వహణకు నోడల్ పాయింట్ గా పనిచేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనా విధానాల ప్రకారం రాజ్యాంగ స్ఫూర్తితో వనరులు, అవకాశాలు, అధికార నిర్మాణాలలో యాభై శాతం వాటా సాధించటమే మహిళల లక్ష్యంమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఇందిరా ఫెలోషిప్ మహిళలు పాల్గొన్నారు.

## ఎస్ బి ఐ బ్యాంక్‌కి పెన్షన్ పంపిణీ విధానం రద్దు చేయాలని డిమాండ్

- ఒకటె బ్యాంకు ద్వారా కాకుండా విడివిడిగా బ్యాంకులకు సిఎంపిఎఫ్ అధికారులు పెన్షన్ పంపాలి
- ఐదు రోజులు గడిచినా బొగ్గు గని కార్మికులకు ఎస్ బి ఐ ధన్ బాద్ బ్రాంచి యూబిఐ బ్యాంకులో పెన్షన్ జమ చేయకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నాం - ఏఐటియుసి నాయకులు




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** బొగ్గు గని కార్మికులకు ఐదు రోజులు గడిచినా ఇంత వరకు ధన్ బాద్ లోని ఎస్ బి ఐ బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఉన్న రిటైర్డ్ బొగ్గు గని కార్మికులకు సిఎంపిఎఫ్ పెన్షన్ బ్యాంకు లో జమ చేయలేదని, వెంటనే సిఎంపిఎఫ్ అధికారులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ అధికారులు స్పందించి సోమవారం లోగా పెన్షన్ జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ కు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వచ్చిన సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో మా బ్యాంకు ఖాతా లలో పెన్షన్ లు జమచేయలేదని పేర్కొంటూ, దాదాపు వంద మంది పెన్షన్ దారులు చెప్పడం జరిగింది. అనంతరం వారు గోదావరిఖని లో ఉన్న సిఎంపిఎఫ్ కమీషనర్ కు పెన్షన్ దారులకు పెన్షన్ యూబిఐ బ్యాంకు లో జమ కాలేదని ఆయన దృష్టికి వారు తీసుకెళ్ళగా, కమీషనర్ ఏఐటియుసి నాయకులతో పెన్షన్ డబ్బులు ధన్ బాద్ లోని సిఎంపిఎఫ్ అధికారులు ఎస్.బి.ఐ బ్యాంకు కు పంపించడం జరిగిందని అన్నారని వారు తెలిపారు. సిఎంపిఎఫ్ తప్పిదం ఏమి లేదని, అంతా ధన్ బాద్ లోని ఎస్ బి ఐ బ్యాంక్‌లోని సిఎంపిఎఫ్ సెల్ అధికారుల దేనని, ఏదో సాంకేతిక సమస్య వల్ల కొంత మంది కి పెన్షన్ జమకాలేదని కమీషనర్ అన్నారని వారు తెలిపారు. ఇట్టి సమస్య సోమవారం వరకు పరిష్కారం అవుతుందని కమీషనర్ అన్నారని వారు తెలిపారు. పెన్షన్ పంపిణీ లో సిఎంపిఎఫ్ విధానం సరిగా లేదని వారు కమీషనర్ కు వివరించారు. ఏ బ్యాంకు కు ఆ బ్యాంకు కు పెన్షన్ జమ చేయకుండా సిఎంపిఎఫ్ అధికారులు పని సులువు గా కావడం కోసం కేవలం ఎస్ బి ఐ కి పంపడం సరైన విధానం కాదని వారు ఆరోపించారు. పెన్షన్ కోసం రిటైర్డ్ ఉద్యోగులు తమ స్వంత గ్రామాల నుంచి రవాణా ఖర్చులు పెట్టుకొని రావడం తో పాటు వారు తీవ్ర అనారోగ్య సమస్యలతో బ్యాంకు లకు రావడం వల్ల అనేక అవస్తలు పడుతున్నారని వారు పేర్కొన్నారు. సిఎంపిఎఫ్ అధికారులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ అధికారులు స్పందించి బొగ్గు గని విశ్రాంత కార్మికుల కు ఒకె బ్యాంకు కు కాకుండా యూబిఐ తో పాటు ఇతర బ్యాంకులకు విడివిడిగా పెన్షన్ డబ్బులు ఆయా ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్ బి ఐ బ్యాంక్ కి పెన్షన్ పంపిణీ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆద్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ తో కలిసి సిఎంపిఎఫ్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు పడాల కనకరాజు, చెప్యాల మహేందర్ రావు, ఆర్ రాజేశ్వరరావు, మోరె సమ్మయ్య తో పాటు రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.

## బస్తీ అభివృద్ధిని చూసి మరోమారు ఆశీర్వదించండి

- ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి అక్టోబర్ 05 (ది క్రైమ్ న్యూస్):** పాపిరెడ్డినగర్ బస్తీలో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించి త్వరలో జరగబోయే సంక్షేమ సంఘం ఎన్నికల్లో మరోమారు తనను ఆశీర్వదించి అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తి వాసులను విజ్ఞప్తి చేశారు. వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీహాల్ లో అడహక్ కమిటీ సభ్యులకు శుక్రవారం అధ్యక్ష పదవికి సంబందించిన నామినేషన్ పత్రాలతో పాటుగా ఎన్నికల రుసుము రూ. 15 వేలు అందజేసి అభ్యర్థిగా పోటీలో నిలిచారు. గత కొన్నేళ్లుగా తనను అధ్యక్షునిగా గెలిపిస్తూ అండగా నిలబడుతున్న బస్తి వాసులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి జరిగే ఎన్నికల్లో సైతం అధ్యక్షునిగా పోటీచేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేసిచూపిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్.భగవంత రెడ్డి, నరసింహులు ముదిరాజ్, కెవి రాజు, ధర్మారావు, కొండూరు, వెంకటేష్, ఆడెపు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, మారెళ్ళ శ్రీనివాస్, శ్రీధర్ పటేల్, అనంతరాములు, వెంకటేష్ చారి, కన్నారావు, వనం ఆంజనేయులు, కిరణ్ కుమార్, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బట్టు నరసింహారెడ్డి, కొండూరు యాదగిరి, ముత్యం వెంకట్ రెడ్డి, చంద్రయ్య, పాండు గౌడ్, నరసింహులు, గడ్డం లక్ష్మీనారాయణ, చారి, ప్రతాపరెడ్డి, శంకర్, మొగుళ్ల కనకా రెడ్డి, దాకూరి తిరుపతి రెడ్డి, అంకయ్య, గోపాల్ రెడ్డి, సుదర్శన్, గజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కల్పన, సులోచన, లావణ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేపిహెచ్బి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు





**కూకట్ పల్లి అక్టోబర్ 05 (ది క్రైమ్ న్యూస్):** దసరా శరనవరాత్రుల సందర్భంగా కేపీహెచ్బి కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. పూజలతో?పాటు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం మంటప నిర్వాహకులు ఏర్పాటు చేసారు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, శేరి మమత ఆధ్వర్యంలో నృత్య కళాకారులకు ప్రోత్సాహకలను బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో జార్జ్ హార్బర్, రాజేష్ గౌడ్, లక్ష్మి, రేష్మ, మేకల మైకల్, ప్రవీణ్ కుమార్, నలినీకాంత్, పిడికిలి గోపాల్, చౌదరి, శ్రీకాంత్ గుప్తా, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, ఆర్కే మనీ సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు హెల్మెట్లు,బ్యాగుల పంపిణీ



**ముత్తారం.అక్టోబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల ట్రైనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో సుమారు 80 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న వారికి హెల్మెట్,బ్యాగులను అందజేశారు. రెండవ విడతలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉపసంహరించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రేగా



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పినపాక నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన అట్రాసిటీ కేసులను ఉపసంహరించుకోవాలని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై స్థానిక కాంగ్రెస్ నేతలతో బలవంతంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. వారు పెట్టిన అక్రమ కేసులకు మా కార్యకర్తలు గాని, నాయకులు గాని భయపడే ప్రసక్తి లేదని వారికి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. తక్షణమే అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ నేతలపై పెట్టిన కేసులను ఉపసంహరించు కోవాలని జిల్లా ఎస్పీ ని కోరారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులపై గాని, వారి కార్యకర్తలపై గాని ఎలాంటి కేసులు కానీ, వేధింపులు గాని గురి చేయలేదని అన్నారు. జిల్లా ఎస్పీ స్పందించి, తక్షణమే తప్పుడు కేసులను పెట్టిన వారిపై చట్టపరంగా చర్య తీసుకోవాలని అన్నారు, జిల్లా ఎస్పీ స్పందిస్తూ పెట్టిన కేసులపై విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ సమావేశంలో మణుగూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు పోశం నరసింహారావు, మణుగూరు మాజీ మండల పట్టణ, అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మణుగూరు మండల సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోరే భాస్కర్ రావు, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, కుంట లక్ష్మణ్, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, దర్శనాల శ్రీనివాస్, నూకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు




**కూకట్ పల్లి అక్టోబర్ 05 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన నేతలు అభిమానులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున ఆయనను కలిసి శాలువా పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును చంద్రారెడ్డి కట్ చేసి పలు సేవా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. తనపై చూపుతున్న అభిమానాన్ని ఎన్నటికీ మరవబోనని ఈ సందర్భంగా చంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆర్.భగవంతరెడ్డి,నరసింహులు ముదిరాజ్, కెవిరాజు,ధర్మారావు, కొండూరు, వెంకటేష్, ఆడెపు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, మారెళ్ళ శ్రీనివాస్,శ్రీధర్ పటేల్, అనంత రాములు, వెంకటేష్ చారి, కన్నారావు, వనం ఆంజనేయులు, కిరణ్ కుమార్, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,బట్టునరసింహారెడ్డి,ముత్యంవెంకట్ రెడ్డి, చంద్రయ్య, పాండు గౌడ్, నరసింహులు, గడ్డంలక్ష్మీనారాయణ, చారి, ప్రతాపరెడ్డి,, శంకర్, మొగుళ్ల కనకా రెడ్డి, దాకురితిరుపతిరెడ్డి, అంకయ్య, గోపాల్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొండూరు యాదగిరి, సుదర్శన్, గజేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, కల్పన, సులోచన, లావణ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## మానవత్వం వెల్లివిరిసిన వేల



**ముత్తారం. అక్టోబర్ 05. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలానికి చెందిన కొంతమంది యువకులు తమ తోటి స్నేహితుని నాన్నగారి అంతిమ యాత్రకు మంథని గోదావరి నదికి వచ్చి అక్కడ మంథని గోదావరి తీరంలో ఒక చెట్టుకి చిక్కుకున్న పక్షిని యువకులు కాపాడిన తీరును చూసి మానవత్వానికి పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి బాసటగా నిలుస్తా..

## - పొత్కపల్లిలో సింగిల్ విండో భవనం, గోదాం భవనాల ప్రారంభం
## - నాకు అండగా నిలిచిన రైతుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ బాసటగా నిలుస్తా.
## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు







**పెద్దపల్లి, అక్టోబర్ 05 ( ది క్రైమ్ న్యూస్ ):** ఓదెల మండలం, పొత్కపల్లి గ్రామంలో శనివారం రోజున కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన సింగిల్ విండో నూతన భవనం మరియు గోదాం భవనం కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. తదుపరి ఓదెల మండలం, పోత్కపల్లి గ్రామంలోని సింగిల్ విండో కేంద్రంలో శనివారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 33 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 33,03,828 /- లక్షల రూపాయల చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పోత్కపల్లి పాలకవర్గం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ. తాను రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ధాన్యం కొనుగోలు విషయంలో ఇలాంటి కటింగ్ లేకుండా రైతులకు న్యాయం జరిగేలా చేశానని ఇకముందు కూడా ఆలయగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రుణమాఫీ ఒక చరిత్రలా మిగిలిపోతుందని రుణమాఫీ కానీ రైతులకు అందరికీ వర్తించలే కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా పెద్దపెల్లి నియోజకవర్గం లో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవడం జరిగిందని ఇకముందు కూడా ఇసుక రావణ కాకుండా తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. మండలంలోని ఓదెల, కొలనూరు, కనగార్తి, గుంపుల గ్రామాలలో గోదాముల నిర్మాణానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అట్టి నిర్మాణాలకు ఆయా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ భూమిని గుర్తించి సూచించాలని ఎమ్మెల్యే, ఎమ్మార్వోకి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయాలతో పాటు సింగల్ విండో సెక్రెటరీ అంజిరెడ్డి, తాసిల్దార్ యాకన్న ఎంపీడీవో తిరుపతి, ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి మినపల స్వరూప ప్రకాష్‌రావు సింగల్ విండో పాలకవర్గంతో పాటు పలువురు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గనులు వస్తేనే కంపేనికి భవిష్యత్ ఉంటుంది

## - ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి రాజ్ కుమార్




**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా వర్క్ షాప్ లో శనివారం ఏఐటీయూసీ ద్వారా సమావేశం జరిగింది. సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మనకు రావలసిన కొత్త బ్లాక్ లు కేంద్ర ప్రభుత్వం వేలంపాట పెట్టగా, బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో కోయగూడెం ఓసి.3 బ్లాక్ ను లిక్కర్ కంపెనీ అరబిందో కంపెనీ కి, సత్తుపల్లి బ్లాక్ ను బోయినపెల్లి శ్రీనివాసరావు లు దక్కించుకున్నారన్నారు. చట్ట ప్రకారం గిరిజన ప్రాంతంలో ఏ కంపనీ పెట్టాలన్నా, ప్రభుత్వ సంస్థ గానీ, లేక గిరిజన సొసైటీ కానీ పెట్టాలని ఉన్నందున, ఇప్పటి వరకు ఆ గనులు మొదలు కాలేనందున, మన సింగరేణి కంపెనీ కి కేటాయించాలని, ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొత్త బొగ్గు బావులు వస్తేనే కంపెనీకి భవిష్యత్తు ఉంటుందన్నారు.మన కంపెనీలో రాజకీయ జోక్యం పెరిగిందని, మనకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన పాత బాకాయిలు 29000 వేల కోట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రావలసిన 4000 వేల కోట్లు ఇప్పించేలా కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చెయ్యాలని కోరారు. ఇక లాభాల బోనస్, లాభాలలో వాటా, పెన్షన్ ఏఐటీయూసీ పేటెంట్ హక్కని, ఆ హక్కులు సాధించినప్పుడు ఈ సంఘాలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఈ సంవత్సరం కొత్తగా మనతోపాటు నిత్యం కలసి పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా 5000 ఇచ్చేలా ఒప్పించడం జరిగిందన్నారు.ఇలా కంపెనీ లో ఎన్నో శాశ్వత హక్కులు సాధించిన ఏఐటీయూసీ ని బధనాం చెయ్యాలని చూసే కార్మిక సంఘాలు అన్నీ ఒక పక్క ఉన్నాయని ఆరోపించారు. చెప్పారు. చివరికి పండుగ అడ్వాన్స్ ను కూడా వదలకుండా సీనియర్ నాయకులు పెద్ద పెద్ద నాయకులు అడ్వాన్స్ కు ఇన్కమ్ టాక్స్ పడుతదని, ఇంకొకరు ఇంతవడ్డీ పడుతదని, వివాదం చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు. లాభాల వాటాకు సంబందించిన సర్కులర్ వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు, దసరా తరువాత యాజమాన్యంతో మాట్లాడి బోనస్ ఇచ్చే డేట్ నిర్ణయించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇంకా ఈ సమావేశంలో నాయకులు జీగురు రవీందర్, బి. అన్నారావు, జి. సాంబశివరావు, నారాయణ, సంజీవ్, కుమారస్వామి, శంకర్, రమేష్, సతీష్, మహేందర్ , లక్షమయ్య, రాజు, సదానందం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు

## - నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు





**పెద్దపల్లి అక్టోబర్ 05 ( ది క్రైమ్ న్యూస్ ):** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ?52,06,032 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకుఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొనియాడారు. దసరా పండుగ తర్వాత ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. వానాకాలం పంటకు ప్రభుత్వం సన్న వడ్లకు ?500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఇంకో 15 రోజుల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైతాయని కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి కటింగ్ లేకుండా చూడవలసిన బాధ్యత స్థానిక నాయకుల పై వుందన్నారు.ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం వస్తే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని భావించిన మహనీయుడు కాకా

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.





**ధర్మపురి అక్టోబర్ 5, ( ది క్రైమ్ న్యూస్ ):** ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే మహనీయుడు కాకా అని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ కేంద్ర మంత్రి కీ.శే గడ్డం వెంకట స్వామి జయంతి సందర్బంగా శనివారం రోజున ధర్మపు పట్టణంలో ని స్థానిక నంది విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి వెంకట స్వామి జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమ పార్టీలు పనిచేస్తున్న సమయంలో వారికి అన్ని విధాలా అండగా ఉండి రాష్ట్రం వస్తే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని భావించిన మహనీయుడు కాకా గారని తెలిపారు. సింగరేణి కాలరీస్ మూసివేస్తమని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిన సందర్భంలో అప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న కాకా అప్పటి ప్రధాన మంత్రి తో మాట్లాడి నిధులను విడుదల చేయించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. హైదరాబాద్ లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే వెంకట స్వామి అప్పటి ప్రభుత్వంతో పోరాడి ముఖ్యమంత్రి తో మాట్లాడి సుమారు 70 వెల మంది నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే మహనీయుడు కాకా గారని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన వేం నరేందర్ రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల తోరూరు పట్టణ కేంద్రంలోని కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశాత్తు స్టేజి కూలి గాయాల పాలై హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని శనివారం ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాగేశ్వరీలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



**తిమ్మాపూర్ అక్టోబర్ 05 (క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా శనివారం జరుపుకున్నట్లుగా విద్యాసంస్థల కోశాధికారి గంద్ర శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను ముందు తరాలకు తెలియజేసేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు రంగు రంగు పువ్వులతో తీరొక్కబతుకమ్మలను పేర్చి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మ పోటీల్లో విజేతలకు ప్రధమ, ద్వీతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి. డైరెక్టర్లు బివి.వినోద్, సి.హెచ్ ప్రకాశ్ రెడ్డి.ప్రిన్సిపాల్స్ డాక్టర్ జి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి, రామక్రిష్ణ, యం. శ్రీనివాస్ డ్డి, రాగం సాయినాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## - పూర్వ విద్యార్థులకు గ్రామస్తుల ప్రశంసలు
## - వైద్య శిబిరంలో వందలాదిమందికి వైద్య పరీక్షలు



**తిమ్మాపూర్ అక్టోబర్ 05 (క్రైమ్ న్యూస్):** పూర్వ విద్యార్థుల సేవాభావంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన శనివారం లభించింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం గంగిపల్లి పాఠశాలలో 2002/2003 సంవత్సరంలో 10 వ తరగతి విద్యను అభ్యసించిన, పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించుకుని అందులో భాగంగా గ్రామస్తుల ఆరోగ్యం లక్షయంగా సేవాభావంతో కరీంనగర్ పట్టణంలోని కాకతీయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యజమాన్యం సౌజన్యంతో డాక్టర్ జి రాజశేఖర్ ఎంబీబీఎస్ డీఎన్ జి జనరల్ సర్జన్ ఆధ్వర్యంలో కాకతీయ ఆసుపత్రి వారు ఉచితంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వందలాది మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పూర్వవిద్యార్థులు సేవాభావంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి నందుకు పూర్వ విద్యార్థులను అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాకతీయ ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**ముత్తారం.అక్టోబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ జిఎల్ఎన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలను చేపట్టారు.మహిళా అధ్యాపకులు పి.జయ,కె.రుక్మలు బతుకమ్మ పండుగ చరిత్రను వివరించారు.విద్యార్థినీలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసి విద్యార్థినీలు,ఉపాధ్యాయినీలు బతుకమ్మ ఆట ఆడుతూ, పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జె.రాజేశం, ఎన్.లింగమూర్తి,ఐ.బన్సిలాల్,ఎన్.పూర్ణ చందర్,డిఆరిజి చంద్రమౌళి, ఇ.శ్రీనివాస్, పి.సంపత్,బి.రాజనర్సు, ఎన్.రాజ్ కుమార్, తదితరులున్నారు.

# వైరా మున్సిపాలిటీ కమిషనర్ ఆదేశాలను లక్ష్య పెట్టని వార్డ్ ఆఫీసర్లు..!

- నోటీసుల జారీలో... వార్డు ఆఫీసర్ల నిర్లక్ష్యం..!
- విష పురుగుల బారిన పడుతున్న వైరా మున్సిపాలిటీ ప్రజలు..
- నామమాత్రంగా నోటీసులు జారీ చేస్తున్న వైనం...

నేటికీ ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాలల్లో చెత్తాచెదారాలను గుర్తించని వైరా మున్సిపాలిటీ అధికారులు.. ఇళ్లలోకి పాకుతున్న విషపురుగులు.. స్పందించని మున్సిపాలిటీ అధికారులు..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరాలో వింత పరిస్థితి నెలకొంది.... దేవుడు కరుణించినా పూజారి వరమీయని చందంగా ఉంది వైరా మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ల తీరు.... గతంలోవైరా మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో ఇళ్ల మధ్యలో చెత్తాచెదారం దీంతో విషపురుగులు దోమలు తో వైరా ప్రజానీకం అనారోగ్యాల పాలవుతున్నారని ఎల్ల మధ్యలో ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్త చదరాన్ని కంపలను పాములు నివాసాలుగా ఉన్న గూడులను తొలగించాలని ది క్రైమ్ న్యూస్ దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే... దీంతో వైరా మున్సిపాలిటీ కమిషనర్ చింతా వేణు ఈ కథనానికి స్పందించి ఎల్ల మధ్య ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారాలు ఉన్న స్థలాలను గుర్తించి యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని వార్డు ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు అయినప్పటికీ ఇప్పటివరకు వైరా మున్సిపాలిటీలో పలు వార్డుల్లో ఇరుగుపొరుగుకు అంతరాయంగా ఉన్న ఖాళీ స్థలాలను నేటికీ గుర్తించిన పరిస్థితి కాన్ రావడం లేదు... ఖాళీ స్థలాల్లో మురికి కూ పాలు దోమల నివాసాలుగా విషపురుగుల నివాసాలుగా ఉన్నప్పటికీ వార్డు ఆఫీసర్లు వాటిపై కన్నీటి చూసిన దాఖలాలు కనిపించడం లేదు... ఇటీవల మూడో వార్డులో మురళీకృష్ణ గన్నిస్ మర్చంట్ పక్కన ఖాళీ స్థలంలో అడవిని తలపించేలా వేపుగా చెట్లు పెరిగి దోమలతోపాటు పాములు నివాసాలుగా మారాయి.. దోమలతోపాటు పాము కూడా గలీజ్ మర్చంట్ వద్దకు రావటం గుర్తించి చంపడం జరిగింది అంతేకాకుండా ఎనిమిదో వార్డులో గంధం టవర్స్ వెనుక భాగంలో విషపురుగు ఇంటి వద్దకు రావటంతో గమనించిన పలువురు పామును చంపేశారు లేకపోతే కచ్చితంగా ప్రాణ నష్టం జరిగి ఉండేది ఈ పరిస్థితులన్నీ తెలిసి కూడా తమకేమీ పట్టనట్టుగా మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది వ్యవహరించే తీరు వైరా ప్రజానీకాన్ని భయాందోళనలకు గురిచేస్తుంది ఇప్పటికైనా వైరా మున్సిపాలిటీ కమిషనర్ చింత వేణు చొరవ తీసుకొని మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తాచెదారం స్థలాలను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసి స్పందించన పక్షంలో వారిపై తగు చర్యలు తీసుకుంటారని వైరా ప్రజానీకం ఆశతో ఎదురుచూస్తుంది..





## దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభిపూర్ కృష్ణ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి.



**కుత్బుల్లాపూర్. ( ది క్రైమ్ న్యూస్):** నియోజకవర్గం పార్టీ నాయకులు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభిపూర్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, విరేష్ రమేష్ రెడ్డి, ప్రభులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎనమల్ల నరేష్ కు సన్మానం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్05(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ ఐ ఎం ఏ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎనమల్ల నరేష్ ను ఈరోజు నివాసంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమాజంలో డాక్టర్ లను దేవుడితో సమానంగా చూస్తారని అలాంటి డాక్టర్ సంఘానికే సేవలు చేసే అవకాశం డాక్టర్ నరేష్‌కు రావడం చాలా సంతోషంగా ఉందని నరేష్ నాయకత్వంలో ఐ ఎం ఏ కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమాసారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**కరీంనగర్ టౌన్, అక్టోబర్05,(ది క్రైమ్ న్యూస్):** వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాల కరీంనగర్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది. శివ సత్తులు బోనమెత్తినట్లు, దుర్గమ్మ ప్రవేశించినట్లు ఆడ పడుచులు, విద్యార్థులు తీరొక్క పువ్వులతోని బతుకమ్మలు పేర్చి గౌరమ్మలను తయారుచేసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడారు. తెలంగాణ సాంప్రదాయాన్ని, సంస్కృతిని చాటి చెప్తూ వారి ఆట పాటలతో అలకరించి పెద్ద ఎత్తున విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆడారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ బి వి ఆర్ గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ రత్న గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండటం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో విద్యార్థులందరు మంచి స్థాయిలో ఉండాలని దీవించారు. విద్యా రంగంలోనే కాకుండా సంస్కృతికా, క్రీడా రంగాలల్లో కూడా వారి ప్రతిభను కనబరుస్తూ కళాశాలకి కీర్తిని పెంచుతున్నారని కొనియాడారు. తెలంగాణ సాంస్కృతి ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మాత్రమే కులాలు వర్గాలు లేకుండా అందరూ కలిసి ఒకే చోట చేరి తిరక్క పువ్వులతో బతుకమ్మను పెర్చుకొని ఆడుకుంటారని అన్నారు. తెలంగాణలో జరిగే బతుకమ్మ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా వ్యాపించి ఇతర దేశాలలో కూడా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నారని మనకెంతో గౌరవరం అని అన్నారు. నిఘమా, వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఒక బతుకమ్మ పండుగ కాకుండా అన్ని పండుగలు కూడా ఒక పండుగ వాతావరణం విద్యార్థులు అధ్యాపకులు, ఒకే చోట చేరి ఏ పండుగ వచ్చినా గొప్పగా జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మన సాంస్కృతికి సాంప్రదాయం నేర్పడం జరుగుతుందని అన్నారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ దసరా పండుగ జరుపుకోవాలని కోరారు. అలాగే ఉత్తమంగా బతుకమ్మలు పేర్చిన విద్యార్థులకు బహుమతులు కళాశాల చైర్మన్ బి వి ఆర్ గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ రత్న గోపాల్ రెడ్డి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జి సతీష్ గౌడ్, టీ లింగమూర్తి, పి వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ చెన్నమల్ల చైతన్య, సి హెచ్ రమణ, ప్రసాద్ , డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ఏ వో లు నిజా ముద్దీన్, వేదావ్యాస్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నివాళులు అర్పించిన అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ.



**కరీంనగర్ టౌన్, అక్టోబర్05(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ, దివంగత మాజీ కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) శ్రీధర్ రెడ్డి తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజపల్లిలో యువకుడు దారుణ హత్య..

- హంతకులను అరెస్టు చేసిన పోలీసులు
- ఆస్తి కోసమే తల్లిదండ్రులతో కలిసి అన్నను చంపిన తమ్ముడు

**హుజురబాద్ అక్టోబర్ ఐదు 5 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలో ఒక యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన నోముల రాజు (30 )శనివారం రాత్రి హత్యకు గురయ్యాడు. రాజును పథకం ప్రకారమే హత్య చేసిన తమ్ముడు అంజి తో పాటు తల్లిదండ్రులు నోముల చంద్రయ్య ఎల్లమ్మ లను శనివారం సాయంత్రం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దీనిపై హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజు విగతజీవిగా పడి ఉండడం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి.. నోముల రాజు హత్యకు గురైనట్లు గుర్తించారు. మంచంపై విగతజీవిగా ఉండగా అతని నుదిటిపై ఆయుధంతో కొట్టిన గాయాలు ఉన్నాయి. మంచం చుట్టూ రక్తం మరకలు ఉన్నాయి. కర్రతో గాయపరిచి చంపి ఉంటారని పోలీసులు గుర్తించారు. అనంతరం పోలీసులు మృతుని తల్లిదండ్రులు, సోదరుడు అంజిలను హుజురాబాద్ లో అదుపులోకి తీసుకొని విచారించగా తన అన్నని ఆస్తి కోసమే చంపినట్లు అంజి ఒప్పుకున్నాడు. గత కొంతకాలంగా అంజి రాజుల మధ్య వారి తల్లిదండ్రులు సంపాదించిన పొలం కోసం ఘర్షణలు జరుగుతున్నాయని విచారణలో తేలింది. అంజి చెడు వ్యసనాలకు బానిసై విపరీతంగా అప్పులు చేయడంతో పాటు పొలం తనకు ఇవ్వాలంటూ రాజు తో తరచూ గొడవలు జరిగేవని ఇదే క్రమంలో అన్నను హత్య చేస్తే ఆస్తంతా తనదే అవుతుందని ఆలోచనతో హైదరాబాదు నుంచి ఇటీవలే రాజ పల్లి కి వచ్చిన అంజి తన తల్లిదండ్రులతో హత్యకు కుట్ర పన్నాడు. పథకం ప్రకారమే ముగ్గురు కలిసి శనివారం అర్ధరాత్రి రాజు తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కర్రతో తల పై బాది హత్య చేశారని నిందితులు విచారణలో ఒప్పుకున్నట్లు ఏసిపి తెలిపారు. హత్య జరిగిన గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకోవడంతో పోలీసులను స్థానికులు అభినందిస్తున్నారు.

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్,(ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

## కొంప ముంచిన ఆన్‌లైన్ బెట్టింగ్
### కుటుంబం మొత్తం ఆత్మహత్య

**నిజామాబాద్,(ది క్రైమ్ న్యూస్):** ఆన్‌లైన్ బెట్టింగ్.. ఓ రైతు కుటుంబాన్ని నిండా ముంచింది. చివరకు పొలం అమ్ముకోవాల్సి వచ్చింది. అప్పులపాలై ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన హరీశ్.. రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డ హరీశ్.. దాదాపు రూ. 20 లక్షలు పోగొట్టుకున్నాడు. దీంతో కుటుంబాన్ని పోషించేందుకు అప్పులు చేయాల్సి వచ్చింది. అప్పులు కూడా అధికం అవడంతో.. ఉన్న పొలాన్ని కూడా అమ్మేశాడు. అయినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు హరీశ్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరీశ్.. తన తల్లిదండ్రులకు ఉరేసి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులను సురేశ్, హేమలతగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేప్టటారు.

## వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా

**న్యూఢిల్లీ,(ది క్రైమ్ న్యూస్):** రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతు న్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

## ముత్తారంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు





**ముత్తారం.అక్టోబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో శనివారం ఘనంగా మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి జయంతి వేడుకలు జరిగాయి. ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుమన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్ మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేంద్ర, రాష్ట స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించిన కాకా వెంకటస్వామి పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** శ్రీ కోదండ రామాలయం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో మూడవరోజు శనివారం శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజారిలో రంగు పట్ల ప్రసాద్ శర్మ బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారి అలంకరణలో భాగంగా అమ్మవారికి గోత్రనామార్చిన విగ్నేశ్వర పూజ, గోమాత పూజ పుణ్యాహవాచనం మండపారాధన, కుంకుమార్చన జపహెూమాలు, నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం బతుకమ్మ ఆటలో పాటలు నిర్వహించి తీసుకువచ్చిన మహిళలకు బహుమతులు అందజేస్తున్నారు రామాలయంలో మూడవరోజు పూజా కార్యక్రమంలో మిట్టపల్లి రమణ దంపతులు మరియు ధనాలకోట దుర్గాప్రసాద్ దంపతులు పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు లగడపాటి కృష్ణమోహన్, మాదినేని కిషోర్, గజ్జల కృష్ణమూర్తి, రాయపూడి నారాయణ రావు, భక్తులు పాల్గొన్నారు.

# ఇన్‌కమ్ ట్యాక్స్ రిఫండ్ రాలేదా..

## ఆన్‌లైన్‌లో స్టేటస్ చూడండి.. చాలా సులభం..

పరిమితికి మించిన ఆదాయం పొందుతున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లిస్తారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే మీకు వర్తించే పన్ను కన్నా ఎక్కువగా ట్యాక్స్ కడితే ఆ మొత్తం మీకు రిఫండ్ గా తిరిగి వచ్చేస్తుంది. అంటే ఆర్థిక సంవత్సరానికి కట్టాల్సిన పన్ను కంటే అధికంగా చెల్లిస్తే ప్రభుత్వం తిరిగి ఇచ్చేస్తుంది. ఈ అవకాశం ఆదాయపు పన్ను చెల్లిందారులందరికీ ఉంటుంది. దీనిని ఐటీఆర్ ఫైల్ చేసే సమయంలోనే లెక్కిస్తారు. మీ బ్యాంకు ఖాతాలోనే రిఫండ్ సొమ్మును జమచేస్తారు. సక్రమంగా వివరాలు.. మీరు ఇన్ కం ట్యాక్స్ రిటర్న్ (ఐటీఆర్) ఫైల్ చేసే సమయంలో వివరాలన్నీ సక్రమంగా నమోదు చేయాలి. వాటికి సంబంధించిన పత్రాలను కూడా సమర్పించాలి. అప్పుడే ఇన్ కం ట్యాక్స్ రిఫండ్ సక్రమంగా అందుతుంది. ఒక వేళ మోసపూరిత వివరాలతో, తప్పుడు డ్యాక్యుమెంట్లు సమర్పించి రిఫండ్ పొందినట్టు నిర్ధారణ అయితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. రిఫండ్ కోసం ఎదురుచూపులు.. ఇప్పటికే చాలామంది సరైన వివరాలు అందజేసి, ట్యాక్స్ రిఫండ్ కోసం ఎదురు చూస్తున్నారు.




వీరందరూ ఆన్ లైన్ లో స్టేటస్ ను తెలుసుకునే అవకాశం ఉంది. చాలా సులభమైన పద్ధతులతో ఆదాయపు పన్ను వాపసు స్థితిని తెలుసుకోవచ్చు. సాధారణంగా ఐటీఆర్ రీఫండ్‌లు దాఖలు చేసిన తర్వాత ఏడు నుంచి 120 రోజులలోపు ప్రాసెస్ అవుతాయి. ఈ సమయాన్ని మరింత తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీ చేసుకోండిలా.. ముందుగా ఇన్ కం ట్యాక్స్ ఇండియా వెబ్ సైట్ లోకి వెళ్లండి. మీ యూజర్ ఐడీ (పాన్ నంబర్), పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్‌ను ఉపయోగించి పోర్టల్‌కి లాగిన్ అవ్వండి. వ్యూ రిటర్న్/ఫారమ్స్ ను చూడండి. డ్రాప్ డౌన్ జాబితాలోని సెలెక్ట్ ఎన్ ఆప్షన్ లింక్‌పై క్లిక్ చేయండి. అనంతరం ఆదాయ పన్ను రిటర్న్ లింక్ ను ఓపెన్ చేయండి. అసెస్‌మెంట్ ఇయర్‌ని ఎంటర్ చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయండి. ఐటీఆర్ రశీదు సంఖ్య మీద క్లిక్ చేసి, మీ రిఫండ్స్ వివరాలు తెలుసుకోండి.ఫారమ్ 26లోని పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్స్‌లో కూడా రీఫండ్ చెల్లింపు స్థితి నమోదవుతుంది. మీ ఐటీఆర్ బ్యాంక్ వివరాలలో సమస్య ఉంటే ఆ విషయాన్నిస్క్రీన్ పై తెలియజేస్తుంది. ఆలస్యానికి కారణాలు ఇవే.. కొన్ని కారణాల వల్ల ఐటీఆర్ రిఫండ్లు ఆలస్యం కావచ్చు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తన ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను ఫైల్ చేసేటప్పుడు సరైన బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర బ్యాంక్ సమాచారాన్ని నమోదు చేయడం మరచిపోవచ్చు. అలాగే ప్రయోజనాన్ని పొందడానికి కొంత తప్పుడు సమాచారాన్ని నమోదు చేసి ఉండవచ్చు. ఈ కారణాల వల్ల రిఫండ్ ప్రక్రియలో తిరస్కరణ, ఆలస్యం కలుగుతాయి. వీటిని నివారించాలంటే కచ్చితమైన సమాచారం అందజేయాలి. 26లో క్లెయిమ్ చేసుకున్న టీడీఎస్ రిటర్న్ కు సంబంధించి అసమగ్ర, లేదా తప్పు సమచారం నమోదు చేయడం వల్ల కూడా ఆలస్యం కావచ్చు. పన్ను చెల్లింపుదారులు తమ ఐటీఆర్ ను నివేదించేటప్పుడు కొన్ని వివరాలను నమోదు చేయడం మర్చిపోయి ఉండవచ్చు. అలాగే అదనపు సమాచారం, అవసరమైన పత్రాలను అందజేయకపోయినా ఆలస్యం జరగుతుంది.

## బ్రాండ్ ఒకటే.. ధర కూడా అంతే.. ఆ రెండు కార్ల మధ్య ఎందుకంత పోటీ?







మారుతీ సుజుకి కంపెనీ మొట్టమొదటి స్విఫ్ట్ కారును 2005లో దేశ మార్కెట్లోకి విడుదల చేసింది. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్‌లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు స్విఫ్ట్ సరికొత్త వెర్షన్ 2024 విడుదలైంది. అదే కంపెనీకి చెందిన బాలెనో కూడా ధర పరంగా స్విఫ్ట్‌కు చాలా దగ్గరగా ఉంది. దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈ రెండు కార్లలో తేడాలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం. సరికొత్తగా.. మారుతీ సుజుకి స్విఫ్ట్ కారును సరికొత్త జనరేషన్ సెట్టింగ్ లతో అప్‌డేట్ చేశారు. బయట హెడ్ ల్యాంపులు, బంపర్ల నుంచి డోర్ హ్యాండిళ్ల వరకూ కొత్త ప్యానెళ్లు ఆకట్టుకుంటున్నాయి. అయితే బాలెనో కారు పరిమాణంలో పెద్దదిగా ఉంటుంది. ఈ రెండు కార్లలో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ ఫాగ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ టైల్‌ల్యాంప్‌లు ఉన్నాయి. బాలెనో కారు 16 అంగుళాలు, స్విఫ్ట్ 15 అంగుళాల అల్లాయ్ వీల్స్‌తో వస్తున్నాయి. కొలతలు ఇవే.. కొలతల విషయానికి వస్తే స్విఫ్ట్ 3,860 మిమీ పొడవు, 1,735 మిమీ వెడల్పు, 1,520 మిమీ ఎత్తు కలిగి ఉంది. మరోవైపు బాలెనో 3,990 మిమీ పొడవు, 1745 మిమీ వెడల్పు,1500 మిమీ ఎత్తు ఉంది. కొత్త స్విఫ్ట్ కంటే బాలెనో 20 మిమీ తక్కువ ఎత్తులో ఉంటుంది. ఆకట్టుకునేలా.. స్విఫ్ట్ లో కొత్త ఇంటీరియర్స్ అప్‌డేట్ చేశారు. దీనిలో సరికొత్త డ్యాష్‌బోర్డ్ ఆకట్టుకుంటుంది. 9 అంగుళాల టాబ్లెట్ స్టైల్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ బాగుంది. కలర్ ఎమ్ఐడీ స్క్రీన్‌తో పాటు కొత్త ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. బాలెనోలో మాదిరిగానే ఎయిర్ కండిషనింగ్ నియంత్రణలు ఉన్నాయి. స్విఫ్ట్ ఆల్ బ్లాక్ ఇంటీరియర్ లో వస్తుంది. బాలెనోలో బ్లూ, బ్లాక్ కాంబినేషన్‌లో డ్యుయల్ టోన్ ఇంటీరియర్ ఏర్పాటు చేశారు. బాలెనో ఇంటీరియర్‌లో ఎక్కువ స్థలం కనిపిస్తుంది. దీని వీల్ బేస్ 2520 ఎమ్ఎమ్ కాగా, స్విఫ్ట్ వీల్ బేస్ 2450 ఎమ్ఎమ్ మాత్రమే. బాలెనోలో లాంగర్ బూట్ స్పేస్ 318 కాగా, స్విఫ్ట్ లో 265 మాత్రమే ఉంది. ఈ రెండింటిలో 9 అంగుళాల ఇన్ఫర్మేషన్ టచ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఇంజిన్ సామర్థ్యం.. ఈ రెండు కార్లూ ఫీచర్ల పరంగా ఒకేలా ఉన్నప్పటికీ కొత్త స్విఫ్ట్ మాత్రం కొంచెం ఆకట్టుకుంటుంది. దీనిలో 1.2ఎన్ఏ పెట్రోల్ మూడు సిలిండర్ -సిరీస్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఇది 80 బీహెచ్ పీ, 111.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మరోవైపు బాలెనోలో 1.2ఎన్ఏ పెట్రోల్ నాలుగు సిలిండర్ కే-సిరీస్ ఇంజిన్ ఉంది. దీని నుంచి 88.5 బీహెచ్ పీ, 113 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి అవుతుంది. బాలెనో సీఎన్ జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మారుతీ స్విఫ్ట్ కు మాత్రం లేదు. ధరలు.. కొత్త మారుతీ స్విఫ్ట్ ప్రారంభ ధర 6.49 లక్షలు కాగా, బాలెనో రూ. 6.66 లక్షలకు అందుబాటులో ఉన్నాయి. ఇక మోడల్ స్విఫ్ట్ కారు రూ.9.49 లక్షలు కాగా, బాలెనో ఆల్ఫా రూ. 9.88 లక్షలకు లభిస్తున్నాయి. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు.

## ఎఫ్‌డీ ఖాతాదారులకు గుడ్‌న్యూస్.. స్థిర ఆదాయం కోరుకునే వారికి అదిరే వడ్డీ



ఫిక్స్‌డ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్ లేదా టర్మ్ డిపాజిట్‌లు భారతదేశంలో అత్యంత అనుకూలమైన పెట్టుబడి ఎంపికగా నిలుస్తున్నాయి. తక్కువ-రిస్క్ ప్రొఫైల్‌కు విలువ ఇవ్వడంతో ఈ పథకాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. చాలా మంది పెట్టుబడిదారులు తమ అదనపు నిధులను నిర్ణీత వ్యవధిలో నమ్మకంగా పెట్టుబడి పెడతారు. అలాగే ఎంచుకున్న వ్యవధిలో లేదా మెచ్యూరిటీ సమయంలో స్థిరమైన వ్యవధిలో స్థిర వడ్డీ చెల్లింపులను పొందుతారు. వివిధ బ్యాంకులు పెట్టుబడి వ్యవధిని బట్టి 3 నుంచి 7.50 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ప్రముఖ బ్యాంకులు అందించే ఎఫ్‌డీ వడ్డీ రేట్ల గురించి ఓ సారి తెలుసుకుందాం. ఎస్‌బీఐ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టే కస్టమర్‌లకు వడ్డీ రేట్లు 3 శాతం నుంచి 7.50 శాతం వరకు ఉంటాయి. సీనియర్ సిటిజన్‌లు అదనంగా 50 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) పొందుతారు. ప్రత్యేకించి ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలకు బ్యాంక్ 6.80 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. అంతేకాకుండా రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల కంటే తక్కువ కాల వ్యవధికి, బ్యాంక్ 7 శాతం రేటును అందిస్తుంది. పీఎన్‌బీ అక్టోబర్ 10, 2023 నాటికి పీఎన్‌బీ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను 3.50 శాతం నుంచి 7.50 శాతం వరకు అందిస్తుంది. ప్రత్యేకించి ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం సాధారణ పెట్టుబడిదారులకు వడ్డీ రేటు 6.75 శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్‌లు ఒక సంవత్సర ప్రణాళికలో 7.25 శాతం అధిక రేటును అందుకుంటారు. ఐసీఐసీఐ బ్యాంక్ మే 14, 2024 నాటికి ఈ బ్యాంక్ తన ఎఫ్‌డీ పథకాలకు వడ్డీ రేట్లను 3 శాతం నుంచి 7.50 శాతం పరిధిలో అందిస్తుంది. అదే సమయంలో సీనియర్ సిటిజన్‌లు అదనపు 0.5 శాతం వడ్డీని పొందుతారు. దీని ఫలితంగా 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు వివిధ పదవీకాలాల్లో రేట్లు 3.50 శాతం నుండి 7.50 శాతం వరకు ఉంటాయి. ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం సాధారణ కస్టమర్‌లకు 6.70 శాతం వడ్డీ రేటును అందిస్తారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణ పెట్టుబడిదారులు 6.60 శాతం రేటును పొందవచ్చు, అయితే సీనియర్ సిటిజన్లు అటువంటి డిపాజిట్లపై 7.10 శాతం అధిక రేటుకు అర్హత పొందుతారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సాధారణ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. మెచ్యూరిటీ వ్యవధిని బట్టి మారుతూ ఉంటుంది.

## హెూమ్‌లోన్ ముందస్తు చెల్లింపుతో బోలెడు లాభాలు.. వడ్డీ బాదుడు నుంచి రక్షణ

సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి చిరకాల కల. ఈ కలను నెరవేర్చుకునేందుకు ఏళ్ల తరబడి దాచుకున్న పొదుపు సొమ్ముతో పాటు హెూమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. అయితే కొంతమంది హెూమ్‌లోన్ తీసుకున్న వెంటనే ఏదైనా అనుకోని సొమ్ము చేతికందితే ప్రీ పెమెంట్ చేద్దామని అనుకుంటూ ఉంటారు. ముఖ్యంగా మీరు గత ఒకటి లేదా రెండు సంవత్సరాలలో హెూమ్ లోన్ తీసుకుంటే వడ్డీ రేట్ల పెరుగుదల మీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి మీరు కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చూస్తూ హెూమ్ లోన్ ప్రీపేమెంట్ గురించి కూడా ఆలోచిస్తూ ఉండవచ్చు. అదే జరిగితే, ఈ నిర్ణయం తీసుకునే ముందు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు గృహ రుణం తీసుకున్నప్పుడు రుణానికి సంబంధించి ప్రారంభ సంవత్సరాల్లో ఈఎంఐలో వడ్డీ భాగం ఎక్కువగా ఉండే విధంగా ఇది క్రమబద్ధీకరిస్తారు. కాలక్రమేణా ఇది క్రమంగా తగ్గుతుంది. అంటే వడ్డీ భాగం తగ్గుతుంది. కాబట్టి ఆదర్శంగా మీరు ఎంత త్వరగా రుణాన్ని ముందస్తుగా చెల్లిస్తే అంత మంచిది. ఈ విధంగా మీరు ప్రీపెయిడ్ చేసిన డబ్బు నేరుగా హెూమ్ లోన్ యొక్క అసలైన మొత్తాన్ని తగ్గించే దిశగా వెళుతుంది కాబట్టి మొత్తం వడ్డీ ధరపై పెద్ద ప్రభావం ఉంటుంది. హెూమ్ లోన్‌ను పూర్తిగా తిరిగి చెల్లించడానికి పెద్ద మొత్తాన్ని ఉపయోగిస్తే, సంభావ్యంగా అధిక వడ్డీ రేటుతో అత్యవసర పరిస్థితిలో మీరు మళ్లీ డబ్బు తీసుకోవాల్సి ఉంటుందని మీరు తెలుసుకోవాలి.చాలా మంది వ్యక్తుల కోసం రుణ వడ్డీ రేట్లు 9 శాతం మించిపోయాయి. ఈ ఎలివేటెడ్ రేటు నిస్సందేహంగా అధిక వడ్డీ ఖర్చుల కారణంగా బడ్జెట్‌లను దెబ్బతీస్తుంది. చాలా మంది సురక్షితమైన రుణ స్థాయిలుగా భావించే దాని కంటే ఈ రేట్లు ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయని పరిగణనలోకి తీసుకుంటే ముందస్తు చెల్లింపు ఎంపికను తీవ్రంగా పరిగణించడం మంచిది. గృహ రుణాలు పన్నుల తర్వాత ప్రభావవంతమైన వడ్డీ రేట్లను తగ్గించే పన్ను ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, రుణాన్ని తొలగించే లక్ష్యంతో ఉన్నవారు ఏకమొత్తం మరియు/లేదా కాలానుగుణంగా ముందస్తు చెల్లింపులు చేయడం గురించి ఆలోచించాలి. అయితే ముందస్తు చెల్లింపుల కోసం మీ అత్యవసర నిధిని ఉపయోగించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు ఎప్పుడైనా సంభవించవచ్చు కాబట్టి మీ ఎమర్జెన్సీ ఫండ్‌లోని డబ్బు తాకకూడదని పేర్కొంటున్నారు. మీరు పొదుపు ఖాతాలో మిగులు నగదు లేదా మిగులు ఎఫ్‌డీ వంటి రుణ సాధనాలను కలిగి ఉంటే మీ హెూమ్ లోన్‌పై విధించే వడ్డీ కంటే చాలా తక్కువ వడ్డీని పొందాలి. అలాగే ఆ డబ్బును ప్రీపేమెంట్ కోసం ఉపసంహరించుకుని, తిరిగి చెల్లించాలి. ఇది మీ బకాయి ఉన్న అసలు మొత్తాన్ని తక్షణమే తగ్గించి, దానిపై విధించే వడ్డీలో తేడాను కలిగిస్తుంది. మీరు మీ ప్రస్తుత ఆదాయం నుండి కొంత డబ్బును విత్‌డ్రా చేయడం ద్వారా మీ ఈఎంఐను పెంచగలిగితే అది చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# వ్యాపారం



## బజాజ్ నుంచి రూ.లక్షలోపు ధరలో కొత్త ఈ-స్కూటర్.. లాంచింగ్ ఎప్పుడంటే..




ఎలక్ట్రిక్ స్కూటర్లకు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. మహిళలు, పురుషులు కూడా ఈ-స్కూటర్లను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అన్ని కంపెనీలు తమ తమ ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు కాస్త ఎక్కువగా ఉండటంతో మరింత తక్కువ ధరలకు ఈ-స్కూటర్లను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని టాప్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే ఓలా ఎలక్ట్రిక్ తమ చవకైన స్కూటర్ ను తీసుకొచ్చింది. ఇప్పుడు మరో ప్రముఖ బ్రాండ్ బజాజ్ ఆటో అనువైన బడ్జెట్లో ఓ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. త్వరలోనే బజాజ్ చేతక్ నుంచి చవకైన స్కూటర్ అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. పెరుగుతున్న అమ్మకాలు.. బజాజ్ ఆటో గత కొన్ని నెలలుగా మంచి అమ్మకాల గణాంకాలను సాధిస్తోంది. ప్రస్తుత ఉత్పత్తి శ్రేణి మార్కెట్లో బ్రాండ్ ను మంచి స్థానంలో నిలిపాయి. ఇప్పుడు, కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ శ్రేణిని విస్తరించడానికి సిద్ధమవుతోంది. భారతదేశంలో ఎంట్రీ లెవల్ ఇ-స్కూటర్‌ను పరిచయం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ లాంచ్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా కంపెనీ విడుదల చేయలేదు. అయితే, కొన్ని నివేదికలు వచ్చే నెలలో విడుదల చేయవచ్చని సూచించాయి. ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఇప్పటికే ఈ వార్తలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొత్త స్కూటర్ ప్రజలను ఆకట్టుకునేలా ఉంటుందని ఆయన అన్నారు. అంచనా ధర ఇలా.. వస్తున్న నివేదికలను బట్టి రానున్న కొత్త స్కూటర్ కొత్త బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ రూ. 1 లక్ష (ఎక్స్-షోరూమ్) లోపు ఉంటుందని భావిస్తున్నారు. ఇది టెక్-లోడెడ్ అర్బేన్ వెర్షన్ కింద ఉంటుందని అంటున్నారు. రూ. 1 లక్ష ధర పరిధిలో, వినియోగదారులు పరిమిత రంగు ఎంపికలను పొందే అవకాశం ఉంది. ప్రీమియం షేడ్ ఉండదు. వాస్తవానికి, మరింత సరసమైనదిగా చేయడానికి కొన్ని ఫీచర్లు తగ్గించే అవకాశం ఉంది. బ్రాండ్ రాబోయే ట్రీట్‌లో మిశ్రమాలను అందించకపోవచ్చు, ఎందుకంటే దీనికి బదులుగా స్టీల్ వీల్స్‌తో ట్రీట్ చేస్తోంది. వాహనంలో డిస్క్ బ్రేక్‌లు ఉండవని సమాచారం. దీనికి రెండు చివర్లలో డ్రమ్ బ్రేక్‌లు ఉంటాయని చెబుతున్నారు. ప్రీమియం ఫీచర్లు ఉండకపోవచ్చు.. ఫీచర్ల విషయానికి వస్తే, పాత వెర్షన్‌లలో కనిపించే ప్రాథమిక ఎల్సీడీ యూనిట్ కొనసాగే అవకాశం ఉంది. అలాగే రెండు క్యూబీ పాకెట్‌లను పొందుతుందని భావిస్తున్నారు. ఇది రైడర్‌లు ఫోన్‌లు, గాడ్జెట్‌లు లేదా నిక్‌నాక్‌లను నిల్వ చేయడానికి అనుమతిస్తుంది. కంపెనీ ప్రస్తుతానికి పవర్‌ట్రెయిన్ ఎంపికలను వెల్లడించలేదు. అయినప్పటికీ, ఇది అర్బేన్ వేరియంట్ వలె అదే బ్యాటరీ సెటప్‌ను ఖర్చు తగ్గించే పద్ధతిలో ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుత లైనప్.. ప్రస్తుతం బజాజ్ భారతీయ మార్కెట్లో రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లను కలిగి ఉంది. అవి అర్బేన్, ప్రీమియం. మునుపటి ధర రూ. 1.23 లక్షలు కాగా, రెండో ధర రూ. 1.47 లక్షలు. ఈ ధరలన్నీ ఎక్స్-షోరూమ్.

## ఆరోగ్య బీమాతో దీమా ఉండదా..? నగదురహిత సేవలను పొందడం సులభమేనా..?



ఆరోగ్య బీమా అంటే తరచుగా నగదు రహిత ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రచారం చేస్తూ ఉంటారు. అయితే ఇది అన్ని పరిస్థితులలో నిజంగా నగదు రహితం కాదని అర్థం చేసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్నిసార్లు ఆసుపత్రులు బిల్లులను పెంచడానికి అనవసరమైన విధానాలు పాటించకపోవడ వల్ల బీమా చెల్లింపు ఆలస్యం లేదా తిరస్కరణలకు దారి తీస్తుంది. మరోవైపు చికిత్స అవసరమైనప్పటికీ బీమా సంస్థలు సాంకేతికతలు లేదా పాలసీ మినహాయింపుల ఆధారంగా క్లెయిమ్‌లను తిరస్కరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నగదు రహిత ఆరోగ్య బీమా గురించి వివరాలను తెలుసుకుందాం. కవరేజ్ పరిమితులు ఆరోగ్య బీమా పాలసీలు సాధారణంగా కవరేజీ పరిమితులను కలిగి ఉంటాయి. కొన్ని విధానాలు లేదా చికిత్సలు కవర్ చేయబడవు లేదా నిర్దిష్ట ఆసుపత్రులు లేదా ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు మాత్రమే పరిమితమై ఉంటాయి. చికిత్స లేదా ప్రొవైడర్ మీ బీమా పరిధిలోకి రాకపోతే మీరు జేబులో లేని ఖర్చులను చెల్లించాల్సి రావచ్చు. తగ్గింపులు, సహ-చెల్లింపులు చాలా ఆరోగ్య బీమా పథకాలు తగ్గింపులు, చెల్లింపులతో వస్తాయి. తగ్గింపులు అనేది మీ భీమా కవరేజీని ప్రారంభించే ముందు మీరు తప్పనిసరిగా జేబులో నుంచి చెల్లించాల్సిన మొత్తం, అయితే కొన్ని సేవల కోసం మీరు చెల్లించాల్సిన స్థిర మొత్తాలు కోపేమెంట్‌లు వంటి వివరాలను తెలుపుతుంది. బీమాతో కూడా మీరు ఇప్పటికీ ఈ ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. నాన్-నెట్‌వర్క్ ప్రొవైడర్లు మీరు మీ ఇన్సూరెన్స్ నెట్‌వర్క్‌లో లేని ఆరోగ్య సంరక్షణ ప్రదాత నుంచి చికిత్స పొందితే మీ భీమా చికిత్స యొక్క పూర్తి ఖర్చును కవర్ చేయకపోవచ్చు. అయితే బీమా చెల్లించాక మిగిలిన వ్యత్యాసాన్ని చెల్లించే బాధ్యత మీపై ఉంటుంది. నగదు రహిత ప్రయోజనాలు సాధారణంగా బీమా సంస్థ నెట్‌వర్క్‌లోని ఆసుపత్రులకు మాత్రమే వర్తిస్తాయి. మీరు నాన్-నెట్‌వర్క్ హాస్పిటల్‌కి వెళితే మీరు చాలావరకు ముందుగా చెల్లించి తర్వాత రీయింబర్స్‌మెంట్‌ను క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. డాక్యుమెంటేషన్ ఆస్పత్రిలో జాయిన్ అయ్యే ముందు ఆసుపత్రులు మీ బీమా మరియు చికిత్స కవరేజీని బీమా సంస్థతో ధృవీకరిస్తాయి. అసంపూర్తిగా లేదా తప్పిపోయిన పత్రాలు ఆమోదాలను ఆలస్యం చేయగలవు. ప్రారంభంలో బిల్లులను సెటిల్ చేయాల్సి వస్తుంది. ప్రీ-అథరైజేషన్ అవసరాలు కొన్ని చికిత్సలు లేదా విధానాలు కవర్ చేసే ముందు మీ బీమా కంపెనీ నుండి ముందస్తు అనుమతి అవసరం. మీరు ముందస్తు అధికారాన్ని పొందడంలో విఫలమైతే, మీ బీమా కవరేజీని తిరస్కరించవచ్చు. పూర్తి ఖర్చుకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మినహాయింపులు, పరిమితులు బీమా పాలసీలు తరచుగా కొన్ని చికిత్సలు, విధానాలు లేదా షరతులపై మినహాయింపులు, పరిమితులను కలిగి ఉంటాయి. మీ చికిత్స ఈ మినహాయింపులు లేదా పరిమితులలో ఒకదాని కిందకు వస్తే మీ భీమా దానిని కవర్ చేయకపోవచ్చు. ఆ వ్యత్యాసాన్ని మీరు జేబులో నుండి చెల్లించాల్సి ఉంటుంది. క్లెయిమ్ పరిశీలన బీమా సంస్థలు మీ పాలసీ కవరేజీకి అనుగుణంగా ఉండేలా క్లెయిమ్‌లను జాగ్రత్తగా పరిశీలిస్తాయి. పాలసీలోని వ్యత్యాసాలు లేదా మినహాయింపులు క్లెయిమ్ తిరస్కరణలకు దారితీయవచ్చు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.



# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హోం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హోం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# స్పోర్ట్స్

# రన్ అవుట్‌పై గందరగోళం..

మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైన సంగతి తెలిసిందే. మరుసటి రోజు పెద్ద దుమారం చెలరేగింది. ఇందులో టీమిండియా బలిపశువుగా మారింది. యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ ప్రపంచకప్‌లో నాలుగో మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తమ తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా మొదట బౌలింగ్ చేసింది. ప్రపంచకప్ వంటి ఈవెంట్లలో ఇంతకుముందు ఇలాంటివి చాలా అరుదుగా కనిపిస్తుంది. అయితే, భారత జట్టు బౌలింగ్ సమయంలో ఈ వివాదం చెలరేగడం గమనార్హం. అంపైర్ తప్పిదం వల్ల టీమిండియా చేతికి చిక్కిన వికెట్‌ను చేజార్చుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చాలాసేపు వాదిస్తూనే ఉంది. అయితే, భారత కోచ్ కూడా డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు వచ్చి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించాడు. అక్టోబర్ 4 శుక్రవారం దుబాయ్‌లో జరిగిన ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ వివాదమంతా చోటుచేసుకుంది. న్యూజిలాండ్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. భారత స్పిన్నర్ దీప్తి శర్మ తన ఇన్నింగ్స్ 14వ ఓవర్లో బౌలింగ్ చేస్తోంది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఎమిలీ కర్ తన ఓవర్ చివరి బంతిని లాంగ్ ఆఫ్ వైపు ఆడింది. త్వరగా ఒక పరుగు పూర్తి చేసింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అక్కడ ఫీల్డింగ్ చేస్తున్నప్పటికీ ఆమె వెంటనే బంతిని అందించలేకపోయింది. ఇది చూసిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్స్ ఇద్దరూ రెండో పరుగు కోసం పరుగెత్తారు. అయితే, హర్మన్‌ప్రీత్ బౌలింగ్‌లో నేరుగా వికెట్ కీపర్‌కు బంతిని అందించింది. దీంతో కీపర్ అమేలీని రనౌట్ చేసింది. ఇక్కడే మొత్తం వివాదం చోటు చేసుకుంది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు తిరిగి వస్తున్న సమయంలో, ఫోర్త్ అంపైర్ ఆమెను బౌండరీ దగ్గర ఆపి వెనక్కి వెళ్లమని సూచించాడు. ఇది చూసి షాక్ తిన్న భారత ఆటగాళ్లు అంపైర్‌ను ప్రశ్నించారు. వాస్తవానికి విషయం ఏమిటంటే, ఇద్దరు ఆటగాళ్లు ఒక పరుగు తీసుకున్న సమయంలో అంపైర్ క్యాప్‌ను బౌలర్ దీప్తి శర్మకు తిరిగి ఇచ్చింది. దాంతో ఓవర్ ముగిసినట్లుగా ప్రకటించారు. దీని ఆధారంగా అంపైర్ రన్ అవుట్‌ను డెడ్ బాల్‌గా ప్రకటించి తిరస్కరించాడు. ఆ తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అంపైర్లను ప్రశ్నించడం ప్రారంభించింది. భారత ఆటగాళ్లు కూడా అంపైర్లను చుట్టుముట్టారు. అదే సమయంలో జట్టు ప్రధాన కోచ్ అమోల్



ముజుందార్ కూడా డ్రెస్సింగ్ రూమ్ నుంచి దిగి బౌండరీ దగ్గరకు వచ్చి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించడం మొదలుపెట్టాడు. బ్యాటర్ పరుగు తీస్తుంటే, ఓవర్ ముగిసినట్లు ఎలా ప్రకటిస్తారు? అంటూ చాలా సేపు ఫోర్త్ అంపైర్‌తో వాదించారు. న్-ఫీల్డ్ అంపైర్ల ప్రతిస్పందనతో అసంతృప్తి చెందారు. హర్మన్‌ప్రీత్, వైస్ కెప్టెన్ కూడా బౌండరీ దగ్గరకు వెళ్లి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించడం ప్రారంభించారు. రీప్లే చూస్తే, అంపైర్ హడావిడిగా ఓవర్ ముగిసిందని ప్రకటించాడని, ఆపై న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ రెండవ పరుగు కోసం పరిగెత్తినప్పుడు ఆపలేదని స్పష్టంగా కనిపించింది. అయితే, ఈ నిర్ణయానికి టీమిండియా అంగీకరించక తప్పలేదు. ఆ తర్వాతి ఓవర్ రెండవ బంతికి అమేలీ క్యాచ్ అవుట్ అయింది. భారత జట్టు దాని ప్రతిఫలాన్ని అందుకుంది.


# ముంబై ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్‌లో రోహిత్ శర్మకు నో ఛాన్స్

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. మొత్తం ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఇందులో ఒక ఆర్‌టీఎమ్ కార్డు కూడా ఉంది. ప్రతీ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. టీమ్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు చెల్లించాలి. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. దాంతో ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ లిస్ట్‌పై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ముంబై ఇండియన్స్ తమ రిటెన్షన్ జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్ అయిన ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టిన రోహిత్ శర్మ.. ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తనను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పగించడంపై రోహిత్ అసంతృప్తిగా ఉన్నట్లు గతేడాదిగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు హార్దిక్ పాండ్యాను కూడా రిలీజ్ చేసేందుకు ముంబై సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ ఇద్దరి ఆటగాళ్ల విషయంలో ముంబై ఇండియన్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ రోహిత్ శర్మ తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసే జట్టులోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లను పరిశీలిస్తే.. జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా టాప్‌లో ఉన్నారు. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాను అన్‌క్యాప్‌డ్ రూల్‌గా రూ. 4 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మలను ఆర్‌టీఎమ్ కార్డ్ కింద తిరిగి కొనుగోలు చేయవచ్చు. ఆటగాళ్లను రిటెన్షన్ ధరలను బీసీసీఐ ఖరారు చేసినా.. అవి గరిష్టం.. తప్పనిసరిగా అంతే ధరకు తీసుకోవాలా? అనేదానిపై క్లారిటీ లేదు.



ముంబై ఇండియన్స్ వర్గాల ప్రకారం హార్దిక్ పాండ్యాను రూ. 15 కోట్లకు, జస్‌ప్రీత్ బుమ్రాను రూ. 12 కోట్లకు, సూర్యకుమార్ యాదవ్‌ను రూ. 8 కోట్లకు రిటైన్ చేసుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్‌టీఎమ్ కార్డ్ కింద తిలక్ వర్మకు రూ. 2 కోట్లు, ఇషాన్ కిషన్‌కు రూ. 15.25 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

# స్టాక్ మార్కెట్‌లో ధోనీ భారీ ఇన్వెస్ట్‌మెంట్..



క్రికెటర్ ఎంఎస్ ధోని డ్రోన్ స్టార్టప్ కంపెనీ గరుడ ఏరోస్పేస్‌లో పెట్టుబడిని పెంచాడు. ఐపిఓ-బౌండ్ స్టార్టప్‌లో బ్రాండ్ అంబాసిడర్‌గా తిరిగి చేరాడు. దీంతో ప్రస్తుతం డ్రోన్ స్టార్టప్‌లో రూ. 3 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు వినిపిస్తున్నాయి. 2030 నాటికి భారత్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్న గరుడ విజన్‌పై తనకు నమ్మకం ఉందని ధోనీ చెప్పాడు. ఈ కొత్త పెట్టుబడితో స్టార్టప్‌లో ధోనీకి దాదాపు 1.1 శాతం వాటా ఉంది.ల గరుడతో తన అనుబంధం గురించి భారత మాజీ కెప్టెన్ శుక్రవారం మాట్లాడుతూ, "గరుడ తన రెక్కలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. నేను వ్యవసాయం, రక్షణ, పరిశ్రమ 4.0, డ్రోన్ రంగాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడానికి సంతోషిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు. కాగా, 2022లో, ప్రధాని నరేంద్ర మోదీ 100 ప్రదేశాల్లో 100 డ్రోన్‌లను ఫ్లాగ్ చేయడంతో స్టార్టప్‌తో ధోనీ తన అనుబంధాన్ని ప్రారంభించాడు. అప్పటి నుంచి గరుడ ఏరోస్పేస్ తన ఆదాయాన్ని పెంచుకుంది. మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ ట్రాక్సన్ ప్రకారం, స్టార్టప్ ఎనిమిది రౌండ్లలో మొత్తం %వి%33.4 మిలియన్ల ఈక్విటీ నిధులను సేకరించింది. ఆగస్టు 24, 2024 నాటికి %వి%255 మిలియన్ల విలువను కలిగి ఉంది. గరుడ ఏరోస్పేస్ వ్యవస్థాపక సీఈఓ అగ్నీశ్వర్ జయప్రకాష్ మాట్లాడుతూ, "గరుడ ఏరోస్పేస్‌లో మహి భాయ్ మా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అతని ప్రోత్సాహం, తిరుగులేని మద్దతు ఎల్లప్పుడూ మా సామర్థ్యాన్ని అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి మా అందరినీ ప్రోత్సహిస్తుంది" అని అన్నారు. గరుడ ఏరోస్పేస్ గతంలో థేల్స్ (ఫ్రాన్స్), అగ్రోవింగ్ (ఇజ్రాయెల్), స్పిరిట్ ఏరోనాటిక్స్ (గ్రీస్) వంటి సంస్థలతో అంతర్జాతీయ భాగస్వామ్యాలతో సంతకం చేసింది. ఈ సహకారాలు సాంకేతికత బదిలీ, స్థానిక తయారీపై దృష్టి సారించాయని, తద్వారా ఖర్చులు తగ్గుతాయని, ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని స్టార్టప్ ఒక ప్రకటనలో తెలిపింది. డిఫెన్స్ డ్రోన్ రంగంలోకి మారడం ద్వారా డిఫెన్స్ టెక్నాలజీలో విస్తరించాలని గరుడ లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ డిఫెన్స్ అప్లికేషన్స్ కోసం డ్రోన్‌లను అభివృద్ధి చేయడంలో పని చేస్తోంది. రాబోయే రెండేళ్లలో రక్షణ రంగంలో మార్కెట్ లీడర్‌గా ఎదగాలని లక్ష్యంగాపెట్టుకుంది.2015లో ఐదుగురు వ్యక్తుల బృందంతో మొదలైన గరుడ, 84 నగరాల్లో 400 డ్రోన్‌లు, 500 మంది పైలట్‌లతో 200 మంది సభ్యులతో కూడిన బృందంగా ఎదిగింది. ఇది 30 రకాల డ్రోన్‌లను తయారు చేస్తుంది. టాటా, గోద్రెజ్, అదానీ, రిలయన్స్, స్విగ్గీ, ఫ్లిప్‌కార్ట్, ఢిల్లీవేరీ,అమెజాన్, విప్రోలతో సహా 750 కంపెనీలకు తమ సేవలందించింది.

# ప్రధాన వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా సంజూకి అవకాశం

బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్‌ఇండియామరో సిరీస్‌పై దృష్టిపెట్టింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆదివారం గ్వాలియర్ వేదికగా జరగనుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ బరిలోకి దిగనుంది. ఒకేఒక్క స్పెషలిస్ట్ ఓపెనర్‌నే ఎంపిక చేయడం గమనార్హం. అతడితోపాటు ఇన్నింగ్స్‌ను సంజూశాంసన్ ప్రారంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రిషభ్‌పంత్‌కు విశ్రాంతినివ్వడంతోపాటు ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ పక్కనపెట్టడంతో ప్రధాన వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా సంజూకి అవకాశం దక్కింది. ఒకవేళ అతడే ఓపెనర్‌గా వస్తే మాత్రం అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నట్లే అవుతుంది. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సంజూ ఇప్పటివరకు కేవలం 30 టీ20లను మాత్రమే ఆడాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఓపెనర్‌గా ఆడిన సంజూ.. ఇంటర్నేషనల్ స్థాయిలో మాత్రం ఇలా ఆడటం ఇదే తొలిసారి. గత ఐపీఎల్ సమయంలో గాయపడిన మయాంక్ యాదవ్ అంతర్జాతీయ అరంగేట్రం చేయడానికి సిద్ధమవుతున్నాడు. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన సంగతి తెలిసిందే. అయితే, అతడు ఫిట్‌నెస్ టెస్టులోనూ పాసైనట్లు సమాచారం. దీంతో గ్వాలియర్ వేదికగా జరగబోయే మొదటి మ్యాచ్‌లో ఆడటం దాదాపు ఖాయమని క్రికెట్ వర్గాల మాట. ప్రాక్టీస్ సెషన్‌లోనూ 150 కి.మీ. వేగంతో బంతులేయడం విశేషం. దాదాపు 14 ఏళ్ల తర్వాత గ్వాలియర్ వేదికగా అంతర్జాతీయ మ్యాచ్ జరగనుండటం గమనార్హం. చివరిసారిగా 2010లో గ్వాలియర్ వేదికగా భారత్ – దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. సచిన్ తెందూల్కర్ డబుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.సీనియర్ క్రికెటర్ షకిబ్ అల్ హసన్ టీ20లకు వీడ్కోలు పలికేశాడు. టెస్టుల్లోనూ అదే బాట పట్టాడు. దీంతో తొలిసారి బంగ్లాదేశ్ షకిబ్ లేకుండా టీ20 సిరీస్‌ను ఆడబోతోంది. మరోవైపు మెహిదీ హసన్ మిరాజ్‌కు దాదాపు 14 నెలల తర్వాత జట్టులో స్థానం దక్కింది. మరోవైపు గ్వాలియర్‌లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టును అడ్డుకోవాలని హిందూ మహాసభ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో భారీ సంఖ్యలో భద్రతా దళాలను అక్కడ మోహరించారు. దాదాపు 2,500 మందికిపైగా పోలీసులను అక్కడ పెట్టినట్లు సమాచారం.

# ప్రాక్టీస్ మొదలు పెట్టిన టీమిండియా..

భారత్- బంగ్లాదేశ్ మధ్య తొలి టీ20 మ్యాచ్ గ్వాలియర్‌లో జరుగనుంది. అందులో భాగంగా ఇరు జట్లు తొలి టీ20 కోసం గ్వాలియర్ చేరుకున్నాయి. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా నెట్ సెషన్‌లో విపరీతంగా చెమటలు పట్టిస్తుంది. ఈ సందర్భంగా టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ఆధ్వర్యంలో ఫీల్డింగ్‌లో కొన్ని టిప్స్ చెప్పాడు. క్యాచ్?లు పట్టడం, త్రో చేయడం వంటివి ప్రాక్టీస్ చేశారు. కాగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో టి దిలీప్ ఆటగాళ్లకు ఫీల్డింగ్ టిప్స్ ఇస్తున్న వీడియోను షేర్ చేసింది. బీసీసీఐ అప్‌లోడ్ చేసిన వీడియోలో.. గ్వాలియర్‌లో పూర్తి ఉత్సాహంతో సన్నద్ధమవుతున్నట్లు బిసిసిఐ ట్వీట్ యొక్క శీర్షికలో రాసింది. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు ముందు టీమ్ ఇండియా తన ఫీల్డింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది. దిలీప్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చాటే పర్యవేక్షణలో భారత ఆటగాళ్లు తమ 'త్రోయింగ్' నైపుణ్యాలు, 'అవుట్‌ఫీల్డ్ క్యాచింగ్'లను ప్రాక్టీస్ చేశారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, ఇతర యువ ఆటగాళ్లు కొన్ని అద్భుతమైన క్యాచ్‌లు పట్టారు. గ్వాలియర్‌లో తొలి మ్యాచ్ అనంతరం తదుపరి రెండు మ్యాచ్‌లు ఢిల్లీ, హైదరాబాద్‌లో జరగనున్నాయి.

# ఇరానీ కప్ ట్రోఫీని గెలుచుకున్న ముంబై



అజింక్యా రహానే సారథ్యంలోని ముంబై ఆదివారం ఇరానీ కప్ 2024 ట్రోఫీని గెలుచుకుంది. ముంబై వర్సెస్ రెస్ట్ ఆఫ్ ఇండియా మ్యాచ్ డ్రా అయింది. లక్నోలోని ఇకాన్ స్టేడియం వేదికగా జరిగిన ఇరానీ కప్‌లో ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులు చేసింది. అనంతరం రెస్ట్ ఆఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఐదో రోజు ముంబై స్కోరు రెండవ ఇన్నింగ్స్‌లో 329/8 ఉంది. దీంతో.. ఈ మ్యాచ్ డ్రాగా ప్రకటించారు. కాగా.. ముంబై 27 ఏళ్ల తర్వాత ఇరానీకప్ ట్రోఫీ గెలుచుకుంది. అంతకుముందు 1997-98లో ముంబై టైటిల్ గెలుచుకుంది. అయితే మ్యాచ్ డ్రా అయినప్పటికి ముంబై ఎందుకు ఛాంపియన్‌గా నిలిచిందనేది క్రికెట్ అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న.. ఇరానీ కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడతారు. మ్యాచ్ డ్రా అయితే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విజేతను నిర్ణయిస్తారనేది ఇరానీ కప్‌లో నిబంధన. ఈ క్రమంలో మొదటి ఇన్నింగ్స్ తర్వాత ఆధిక్యం ఉన్న జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. తద్వారా రెస్ట్ ఆఫ్ ఇండియాపై తొలి ఇన్నింగ్స్‌లో 121 పరుగుల ఆధిక్యంతో ముంబై ఇరానీ కప్ ట్రోఫీని చేజిక్కించుకోవడంలో విజయవంతమైంది. ఐదో రోజు ముంబై తరఫున తనుష్ కోటియన్, మోహిత్ అవస్థి అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వీరిద్దరు తొమ్మిదో వికెట్‌కు 158 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కోటియన్150బంతుల్లో10ఫోర్లు,ఒక సిక్సర్ సాయంతో అజేయంగా 114 పరుగులు చేశాడు. అవస్తి 93 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 51 పరుగులు చేశాడు.ముంబై బ్యాట్స్‌మెన్ సర్ఫరాజ్ ఖాన్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. 286 బంతులు ఎదుర్కొన్న సర్ఫరాజ్ అజేయంగా 222 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 25 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 17 పరుగులు మాత్రమే చేశాడు. రెస్ట్ ఆఫ్ ఇండియా తరఫున శరాన్ష్ జైన్ మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు, తొలి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ తీశాడు. రెస్ట్ ఆఫ్ ఇండియా తరఫున అభిమన్యు ఈశ్వర్ 191 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ధృవ్ జురెల్ (93) మినహా అవతలి ఎండ్ నుండి అతనికి మద్దతు లభించలేదు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 165 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. శామ్స్ ములాని 40 ఓవర్లలో 122 పరుగులిచ్చి మూడు వికెట్లు, కొటియన్ 27 ఓవర్లలో 101 పరుగులిచ్చి మూడు వికెట్లు తీశారు.

# పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో అంతర్గత కలహాలు ఎక్కువ

## భారత జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ జట్టు కష్టకాలంలో ఉంది. ఆసియా కప్ 2023 నుంచి జట్టు ఒక్కో విజయం కోసం తెగ పోరాడుతుంది. 2023 ప్రపంచ కప్‌లో జట్టు సెమీ-ఫైనల్‌కు చేరుకోకపోవడం, ఇక 2024 %ు%20 ప్రపంచ కప్‌లో మొదటి రౌండ్ నుండి నిష్క్రమన., ఇప్పుడు బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లో ఓటమి, కెప్టెన్సీని తరచూ మార్చడం వంటి కారణాలతో జట్టులో అస్థిరత వాతావరణం నెలకొంది. ఈ విషయంపై తాజాగా భారత క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆందోళన వ్యక్తం చేశాడు.2023 వన్డే ప్రపంచకప్ తర్వాత బాబర్ ఆజం జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌కు ముందు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇప్పుడు మరోసారి కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ పరాజయాలు పాకిస్థాన్ అభిమానులను నిరాశపరిచాయి. అలాగే పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో అంతర్గత కలహాలు కూడా ఉన్నాయి. కెప్టెన్సీలో తరచూ మార్పులు చేయడం వల్ల జట్టులో గందరగోళం ఏర్పడిందని, ఆటగాళ్లు జట్టు విజయం కంటే తమ వ్యక్తిగత ఆటలపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని భారత జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు.ఈ విషయంపై అశ్విన్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ క్రికెట్ ప్రస్తుత పరిస్థితి, వారు ఎదుర్కొంటున్న దశను చూస్తుంటే నేను చాలా బాధగా ఉన్నానని తెలిపాడు. చాలా మంది అనుభవజ్ఞులైన క్రికెటర్లు పాకిస్థాన్ తరఫున ఆడారు. పాకిస్థాన్ చాలా మంచి జట్టు. క్రికెటర్ల కోణంలో చూస్తే.. క్రికెట్ ఆడేందుకు గర్వపడే దేశం. తరచుగా సారథులను మార్చడం వల్ల అక్కడ అయోమయం నెలకొందన్నాడు. ఇప్పటి నుంచైనా ప్లేయర్లు వ్యక్తిగత ప్రదర్శన పై దృష్టి సారించాలని అశ్విన్ అన్నాడు. ఇంకా చెప్పాలంటే పాకిస్థాన్ దేశ క్రికెట్ ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నాడు. ఇక టీం పరిస్థితి చూస్తుంటే జాలివేస్తోందని., ఒకవేళ అక్కడ నైపుణ్య ఆటగాళ్లకు ఏదైనా కొరవ ఉందా అంటే అలాంటిది ఏం లేదని., చాలా మంచి ప్లేయర్లు అందుబాటులో ఉన్నారని తెలిపాడు. కాకపోతే.. వారి క్రికెట్ బోర్డులో చోటు చేసుకుంటున్న ఘటనల నేపథ్యంలో ఆ జట్టు పతనావస్థకు చేరుకుందని., ముఖ్యంగా కుర్చీలాటతో మరింత దిగజారుతోందని అంటూ.. ఆ జట్టు దాదాపు 1000 రోజులుగా మ్యాచ్ గెలవలేదంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అశ్విన్ మాట్లాడాడు.



## తొలినాళ్లలో ఎంతో కష్టపడాల్సి వచ్చింది: త్రిప్తి

'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రి. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు. చదువులో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు. అప్పటికి నేను నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నా. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇక్కడికి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను. 'లైలా మజ్ను' సమయంలో సెట్స్‌లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే భాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని' అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం త్రిప్తి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. విద్యాబాలన్, మాధురీదీక్షిత్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు 'ధడక్ 2' లోనూ త్రిప్తి కనిపించనున్నారు.




## దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

### ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలను కుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది.

## దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

### కథానాయిక మాళవికా మోహనన్


దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్టీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.




## రజనీ ఆరోగ్యమే మాకు ముఖ్యం

### దర్శకుడు లోకేశ్ కనగరాజ్

సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం కంటే తమకు సినిమా ఎక్కువేమీ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి అనారోగ్యం విషయంలో 'కూలీ' టీమ్‌పై వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ మొత్తం పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే మాకు షూటింగ్ ముఖ్యం కాదు. కాబట్టి ఏదైనా విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే ఇలాంటి వార్తలు రాయాలని కోరుతున్నానంటూ లోకేశ్ కనగరాజ్ చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత రజనీకాంత్ తిరిగి 'కూలీ' సెట్లోకి అడుగుపెడతారని లోకేశ్ తెలిపారు.





## స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఆల్ఫా

యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఆదిత్య చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతోన్న ఈ భారీ యాక్షన్ ఎంటై-టర్గనర్‌కు శివరావెల్ దర్శకుడు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది. అలియాభట్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో శార్వారి కీలక పాత్ర పోషిస్తున్నది. అలియా, శార్వారీ ఇందులో సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారని, స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం దర్శకుడు శివ్ రావెల్ ప్రతిభకు అద్దం పడుతుందని మేకర్స్ చెబుతున్నారు. స్టన్నింగ్ విజువల్స్, ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులతో అద్భుతంగా 'ఆల్ఫా' ఉంబోతున్నదని మేకర్స్ పేర్కొన్నారు.



## మతాంతర వివాహంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా

నటి ప్రియమణి మనోగతం

దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని ప్రియమణి చెప్పారు. 'జవాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మూడు ప్రాజెక్ట్‌లు విడులయ్యాయి. 'మైదాన్', 'ఆర్టికల్ 370' మిశ్రమ స్పందనలకు పరిమితమయ్యాయి. 'భామాకలాపం 2'తో పాజిటివ్ టాక్ అందుకున్నారు. 2022లో విడుదలైన 'భామాకలాపం'కు కొనసాగింపుగా ఇది వచ్చింది. ప్రస్తుతం ఆమె కన్నడ, మలయాళంలో సినిమాలు చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com